# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,219 | పేజీలు -12 | ఆదివారం -07 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,







## ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..

### దక్షిణ కోస్తా, రాయలసీమకు అలర్ట్

- జూన్ 4న కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు



- వేగంగా ముందుకు కదిలి నేడు ఏపీలో అడుగుపెట్టిన రుతుపవనాలు

2లో

# హైడ్రాపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

## హైడ్రా అనే పేరు హిట్లర్‌కు చాలా ఇష్టం

హైదరాబాద్: నగరంలోని విపత్తు నిర్వహణ, ప్రజా ఆస్తుల రక్షణ, పట్టణ నియంత్రణ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడానికి ఏర్పాటైన సంస్థే హైడ్రా . అయితే ఇది గత కొంతకాలంగా బాగా ఫేమస్ అయ్యింది. అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటనలకు సంబంధించి హైడ్రా పేరు మార్మోగుతూనే ఉంది. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సంస్థను ఏర్పాటు చేశారు. 2024, జూలైలో దీన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సంస్థను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తీసుకొచ్చారు. అయితే తాజాగా హైడ్రాపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అని పేరు పెట్టడానికి గల కారణాలను వెల్లడిం చారు. నియంతగా పేరుగాంచిన హిట్లరే ఇందుకు కారణమన్నారు సీఎం రేవంత్. హైడ్రా అనే పేరు హిట్లర్‌కు చాలా ఇష్టమని, హిట్లర్‌కు చాలా దగ్గరగా ఉన్న హంతక ముఠా పేరు హైడ్రా అని సీఎం రేవంత్ తెలిపారు. అందుచేత అక్రమ కట్టడాలు చేసే వారు భయపడాలనే ఉద్దేశంతోనే హైడ్రా అని పేరుపెట్టా మన్నారు. హైదరాబాద్‌లో చెరువులను ఎవరు ఆక్రమించాలనుకున్నా భయపడాలని ఉద్దేశంతోనే ఈ పేరు పెట్టామన్నారు.






2లో

## కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు

### పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్

- కోటి చెరువు శిఖం భూమిని పవన్ కబ్జా చేశారన్న కవిత
- తెలంగాణ ప్రభుత్వానికి భూమిని అప్పగించాలని డిమాండ్



## ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు

### సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే హక్కు రేవంత్ కు లేదన్న హరీశ్

- కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని వ్యాఖ్య
- ఈ ఏడాది 75 శాతం కృష్ణా నీటిని ఏపీ వాడుకుందని ఆరోపణ

2లో

హైదరాబాద్: పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...

## సింగరేణిలో భారీ కుంభకోణం.. రూ.1,600 కోట్ల బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్



2లో

- సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైనట్లు కేటీఆర్ ఆరోపణ

## డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టాం

### క్యాడర్ కు చంద్రబాబు క్లారిటీ

- పనితీరు ఆధారంగానే పార్టీలో గుర్తింపు ఉంటుందని చంద్రబాబు స్పష్టీకరణ
- తప్పులు చేసేవారిని వదిలించుకుంటాం
- లోకేష్ పట్టు దలతో పనిచేసి మంగళగిరిని టీడీపీకి కంచుకోటగా మార్చారని ప్రశంస

అమరావతి: తెలుగుదేశం పార్టీలో ఇకపై పనితీరే ప్రామాణికమని, తప్పులు చేసే వారిని, తేడాగా వ్యవహరించే వారిని వదిలించుకుంటానని



ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీ పదవుల నుంచి ఎన్నికల టిక్కెట్ల కేటాయింపు వరకు నిరంతరం సర్వేలు చేయిస్తానని, మిగతా 2 లో



## మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

### ప్రజలు ప్రమాదకర జ్వరాల భారిన పడుతుండటంతో పవన్ అక్కడి సమస్యలపై దృష్టి

గ్రామంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవటమే అన్ని సమస్యలకు మూలం

ఈనెల 24న పెదపెంకి గ్రామానికి వచ్చి మ్యాజిక్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తాం

అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా పెదపెంకి గ్రామంలో అభివృద్ధి పనులపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. పెదపెంకి గ్రామంలో వందకు పైగా పైలేరియా కేసులు నమోదవటం, మిగతా 2 లో

## 2029 ఎన్నికల్లోనూ మిమ్మల్ని ఓడిస్తాం


### చర్చలో నేను ఓడితే.. అక్కడికక్కడే క్షమాపణ చెబుతాను

- మీ పదేళ్ల పాలన.. మా రెండున్నరేళ్ల పాలనపై సభలో చర్చిద్దామా?
- లేదంటే మీరు ఫామ్‌హౌస్‌కే పరిమితం కండి
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చిన చోటే మీరు ఓట్లు అడగాలి
- ఇందిరమ్మ ఇళ్లు కట్టిన చోటే మేము ఓట్లు అడుగుతాం



మహబూబ్‌నగర్: పాలమూరు బిడ్డనైన నేను రెండు రోజులుగా ఈ గడ్డపై.. విస్తృతంగా తిరిగా. ఇక్కడి తాగు, సాగునీటి అవసరాల కోసం.. పడావుపడిన ప్రాజెక్టులను పరిశీలించా. పరిష్కారాల కోసం యంత్రాంగానికి సూచనలిచ్చా. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగతా 2 లో

## భారత్‌పై ఆంక్షలు పెడితే.. అవి మీకే ఎదురుదెబ్బలవుతాయ్



ఢిల్లీ: భారతదేశానికి బయటి నుంచి ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినప్పటికీ.. తన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగానే వ్యవహరించిందని రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యాతో సంబంధాల విషయంలో కూడా

మిగతా 2 లో



2లో

## జనసేన తరపున రాజ్యసభ బరిలోకి లింగమనేని రమేష్.. నామినేషన్ దాఖలు

- జనసేన తరపున తొలి రాజ్యసభ సభ్యుడిగా పెద్దల సభలోకి అడుగుపెట్టనున్న లింగమనేని
- అసెంబ్లీలో నేడు నామినేషన్ వేసిన లింగమనేని
- లింగమనేని సభ్యత్వాన్ని సమర్థిస్తూ సంతకాలు చేసిన కూటమి

# ప్రపంచ స్థాయి 'బే సిటీ'గా విశాఖ..

## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- కైలాసగిరి నుంచి భోగాపురం వరకు తీర ప్రాంత సమగ్రాభివృద్ధి
- గ్రేహౌండ్స్ కు చెందిన 303 ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలన్న సీఎం



విశాఖపట్నం: విశాఖపట్నం నగరాన్ని 'బే సిటీ'గా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణను తక్షణమే చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మిగతా 2 లో

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ కీలక భేటీ

భారత్‌పై యుద్ధ ప్రభావం తగ్గించే చర్యలపై కసరత్తు, ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడంతో పాటు అంతర్జాతీయంగా వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం

ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకుల సమయంలో భారత్ ఆర్థిక వృద్ధిని మరింతగా ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై వివిధ వ్యూహాలను, చర్యలను చర్చించారు

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సలహా మండలితో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం నిర్వహించారు. భారత్‌పై




యుద్ధ ప్రభావం తగ్గించే చర్యలపై కసరత్తు, ప్రపంచవ్యాప్త అస్థిరతల మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధిని మరింత పెంపొందించడానికి వివిధ ఆలోచనలు, చర్యలపై చర్చలు జరిపారు. ఆర్థికవృద్ధిని బలోపేతం మిగతా 2 లో

## అనాథ బాలికలకు నేరుగా పాలిటెక్నిక్ లో ప్రవేశం

నారాయణపేట జూన్ 6:అనాథలు, తల్లిదండ్రులను కోల్పోయిన బాలికలు ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన బాలికలకు ఎటు వంటి ప్రవేశ పరీక్ష లేకుండానే నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తు న్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎల్. రాజేందర్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహి ళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న డిప్లొమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రా నిక్స్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజినీరిం గ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజి నీరింగ్, డిప్లొమా ఇన్ సీపీ కండక్టర్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ల్యాండ్ సర్వేయింగ్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 2026-27 విద్యా సంవత్స రంలో పదవ తరగతి పూర్తి చేసిన అర్హత కలిగిన బాలిక లు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థినులకు ఫీజు, వసతి, భోజన సౌకర్యాలు పూర్తిగా ఉచితంగా అందించబడతా యని తెలిపారు. దరఖా స్తుదారులు తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం (అనాథలకు), హోమ్/హాస్టల్ బోనాఫైడ్ సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల మెమో, స్టడీ సర్టిఫికేట్ రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో ఈ నెల 8వ తేదీ లోపు జిల్లా మహి ళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం, నారాయణ పేటలో దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు.

## భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందితో కలిసి పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోతుండటం, పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు పెరుగుతుండటం, వాహనాలు, పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. దీనివల్ల వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమయానికి వర్షాలు కురవకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిణామాలు ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులకు ప్రధాన కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని పేర్కొన్న ఆయన, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అంకిత్ కుమార్, దారా కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు నర్సింహారావు, నాగయ్య, అంతయ్య, సురేంద్ర, ఆర్ఐలు సతీష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీధర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు...
## బీజేపీ,బి ఆర్ ఎస్ పార్టీల నుంచి
## 400 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక...

### ఎమ్మెల్యే నాయిని, విష్ణువర్ధన్ రెడ్డి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ముందుకు వస్తోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకులు అక్కినపెల్లి అరవింద్, మాడిశెట్టి సుశీల్, తిరునహరి చిన్న బంటి ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 400 మంది యువత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానికంగా యువతకు విష్ణువర్ధన్ రెడ్డి అందుబాటులో ఉంటారని తెలిపారు. విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. స్థానికంగా యువతకు అందుబాటు లో ఉంటూ వారికి అండగా ఉంటానని తెలిపారు. రానున్న రోజుల్లో యువత చూపు కాంగ్రెస్ వైపు చూస్తుందని రానున్న రోజుల్లో భారీ ఎత్తున చేరికలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, నాయకులు తోట పవన్, కనిగంటి శేఖర్, కుమార్ యాదవ్, సైండ్ల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## నూతన మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



కల్లూరు :లోకల్ గైడ్ :కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో నూతన మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన సభ్యులకు గుర్తింపు కార్డులను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ గారు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 46 మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మత్స్యకారుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి మత్స్యకారుడు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. మత్స్యకార సంఘాల బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘ నాయకులు, సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక వరంగల్ క్లబ్- 96 ఏళ్ల ఘన చరిత్రకు ప్రతీక

### ఇ.వి. శ్రీనివాస్ రావు సామాజిక వేత్త.....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ: జంట నగరాల సామాజిక, సాంస్కృతిక, క్రీడా రంగాల అభివృద్ధికి విశేష సేవలందిస్తున్న వరంగల్ క్లబ్ తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత పురాతన, ప్రతిష్ఠాత్మక క్లబ్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది. దాదాపు 96 ఏళ్ల ఘన చరిత్రను సొంతం చేసుకున్న ఈ క్లబ్, సంప్రదాయం, ఆధునికతకు ప్రతీకగా నేటికీ తన ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తోంది. 1930 దశకంలో “ఆఫీసర్స్ క్లబ్”గా ఆవిర్భవించిన ఈ సంస్థ అభివృద్ధిలో పింగిలి వంశస్థుల సేవలు చిరస్మరణీయమైనవి. క్లబ్ స్థాపన కోసం పింగిలి కుటుంబం దాదాపు రెండు ఎకరాల విలువైన స్థలాన్ని అందించడం ద్వారా ఈ మహోన్నత సంస్థకు బలమైన పునాది వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, నగర ప్రముఖులు, వివిధ రంగాల పెద్దల సహకారంతో ఈ క్లబ్ క్రమంగా అభివృద్ధి చెందుతూ నేటి వరంగల్ క్లబ్‌గా రూపుదిద్దుకుంది. ఆఫీసర్స్ క్లబ్ నుండి వరంగల్ క్లబ్ గా రూపాంతరం చెందిన తరువాత సభ్యత్వ పరిధి విస్తరించి, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే సమగ్ర సామాజిక వేదికగా ఎదిగింది. నాటి ఆఫీసర్స్ క్లబ్ నేడు వేలాది మంది సభ్యులతో జంట నగరాల గర్వకారణమైన వరంగల్ క్లబ్‌గా నిలిచింది. పచ్చని ప్రకృతి వాతావరణంలో విస్తరించి ఉన్న ఈ క్లబ్, నగర జీవన రద్దీ మధ్య ప్రశాంతతను అందించే అరుదైన ప్రదేశంగా నిలుస్తోంది. శతాబ్ద కాలానికి పైగా వయస్సు కలిగిన వృక్షాలు, విశాలమైన పచ్చిక బయళ్లు, ఆహ్లాదకరమైన వాతావరణం సభ్యులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. సభ్యుల అవసరాలకు అనుగుణంగా స్విమ్మింగ్ పూల్, షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులు , టేబుల్ టెన్నిస్, జిమ్నాసియం, క్యారమ్స్, యోగా సదుపాయాలు, క్యాంటీన్, అతిథి గదులు తదితర ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. కుటుంబ సభ్యులతో కలిసి క్రీడలు, వినోదం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాన్ని క్లబ్ కల్పిస్తోంది. హైదరాబాద్, విశాఖపట్నం, ఖమ్మం, గుంటూరు, గోవా, కొచ్చి తదితర ప్రాంతాల్లోని ప్రముఖ క్లబ్‌లతో అనుసంధానం కలిగి ఉండటం వరంగల్ క్లబ్ ప్రత్యేకత. ఈ పరస్పర అనుసంధానం క్లబ్ ప్రతిష్ఠను మరింత పెంచడంతో పాటు సభ్యులకు విస్తృత అవకాశాలను అందిస్తున్నాయి. క్లబ్ పాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతిబింబిస్తుంది. హనుమకొండ జిల్లా కలెక్టర్ అధ్యక్షునిగా, వరంగల్ పోలీస్ కమిషనర్ ఉపాధ్యక్షునిగా వ్యవహరిస్తారు. సభ్యుల ప్రత్యక్ష ఎన్నికల ద్వారా కార్యవర్గం ఏర్పడటం ఈ సంస్థ ప్రత్యేకత. ప్రతి రెండేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా సభ్యుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. వరంగల్ క్లబ్ చరిత్రలో మహిళల ప్రాతినిధ్యానికి ప్రత్యేక స్థానం కల్పించిన ఘట్టంగా గత ఎన్నికలు నిలిచాయి. క్లబ్ స్థాపన నుంచి తొలిసారిగా ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సభ్యురాలిగా ఒక మహిళ ఎంపిక (నామినేట్) కావడం ఒక చారిత్రాత్మక మైలురాయిగా గుర్తింపు పొందింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో ఏర్పడిన కార్యవర్గంలో మహిళకు అవకాశం లభించడం మహిళా సాధికారత, సమాన అవకాశాలకు ప్రతీకగా నిలిచింది. ఈ పరిణామం క్లబ్ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. అధికారులు, వైద్యులు, న్యాయవాదులు, ఇంజినీర్లు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు, సామాజిక సేవకులు తదితర ప్రముఖులు క్లబ్ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం శాశ్వత సభ్యులు, జీవితకాల సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు 1,700 మంది సభ్యులతో క్లబ్ తన ప్రజాదరణను మరింత విస్తరించుకుంది. గత తొమ్మిది దశాబ్దాలుగా వరంగల్ క్లబ్ అనేక సామాజిక, సాంస్కృతిక, సాహిత్య, క్రీడా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తోంది. జాతీయ పండుగలు, సాంస్కృతిక ఉత్సవాలు, క్రీడా పోటీలు, సేవా కార్యక్రమాలు, కుటుంబ సమ్మేళనాలు నిర్వహిస్తూ సమాజంలో స్నేహభావం, సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. జంట నగరాల అభివృద్ధి ప్రయాణానికి సాక్షిగా నిలిచిన వరంగల్ క్లబ్ కేవలం ఒక సామాజిక సంస్థ మాత్రమే కాదు, విలువలను పంచే వేదిక కూడా. పాత తరం అనుభవాలను కొత్త తరానికి అందిస్తూ, యువతలో నాయకత్వ లక్షణాలు, క్రీడాస్ఫూర్తి, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో విశేష కృషి చేస్తోంది. చరిత్ర, సంప్రదాయం, సేవాభావం, ప్రతిష్ఠ, ఆధునికతల సమ్మేళనంగా నిలిచిన వరంగల్ క్లబ్ తన 96 ఏళ్ల విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, రాబోయే తరాలకు స్ఫూర్తిదాయక సంస్థగా నిలుస్తోంది. పింగిలి కుటుంబం అందించిన పునాది, జిల్లా కలెక్టర్లు, నగర ప్రముఖులు అందించిన సహకారం, సభ్యుల అంకితభావం కలిసి నిర్మించిన ఈ సంస్థ జంట నగరాల సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు.

## నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చెర్లగౌరారం గ్రామంలో ఘనంగా ‘బాల పంచాయతీ’ కార్యక్రమం

### పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాల పెంపుదలే లక్ష్యం..




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జులై 6. (లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశానుసారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ‘బాల పంచాయతీ’ కార్యక్రమం ఘనంగా జరిగింది. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలోచన, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్ ఐపీఎస్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్థాయి నుంచి పిల్లలకు ప్రజాస్వామ్య అవగాహన కల్పించడం, వారి అభిప్రాయాలను వినడం, గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరిచారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, బాలల భద్రత, విద్యా ప్రమాణాలు, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై బాలలు చర్చించారు. బాలలతో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లు, అవగాహన కార్యక్రమాలు, ప్రశ్నోత్తర సమావేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అభిలాషా బిష్త్ ఐపీఎస్ మాట్లాడుతూ పిల్లల హక్కులు, వారి భవిష్యత్ నిర్మాణం సమాజానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, ప్రతి తల్లి తండ్రి పిల్లలకు సమయం కేటాయిస్తూ వారి ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తే భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో మార్పు తీసుకురావాలని సూచించారు. అలాగే చిన్నారులు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని, సమాజంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. “పిల్లలే మన భవిష్యత్తు. వారికి సమయం ఇవ్వండి, వారి ఆలోచనలను వినండి, ప్రోత్సహించండి” అని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచే పిల్లలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలమన్నారు. విద్యతో పాటు పిల్లల్లో సామాజిక అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. బాలలు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, మానసిక అభివృద్ధి కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో బాలల సమస్యలు, రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో యంగిస్థాన్ ఎన్జీఓ, ఆశ్రిత ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొని బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, సురక్షిత బాల్యం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బాలల సాధికారత, సంక్షేమం కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏంపిడిఓ వేద రక్షిత, సీఐలు ఆది రెడ్డి, రాము, కరుణాకర్, ఎస్. ఐ అంజలి, రాజీవ్ రెడ్డి, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, డీఈఓ సుశీందర్ రావు, సీడబ్ల్యూసీ చైర్మన్ కృష్ణయ్య, చెర్లగౌరారం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు 300 మందికి పైగా గ్రామస్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోటా రాంబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, వేల్పులు పవన్ కల్యాణ్, కూరపాటి సురేష్ చమార్




మధిర :లోకల్ గైడ్ :మధిర పట్టణంలో కెవిఆర్ హాస్పిటల్ అధినేత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, పుట్టినరోజు సందర్భంగా వారి హాస్పిటల్ నందు, వారిని మర్యాదపూర్వకంగా కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ మధిర మండల నాయకులు వేల్పుల పవన్ కళ్యాణ్, తెలంగాణ రక్షణ సేన పార్టీ మండల నాయకులు కూరపాటి సురేష్ చమార్, కలిసి అన్నగారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజాసేవలో ఉండాలని రాబోయే రోజుల్లో ప్రజాప్రతినిధిగా ఉండాలని కోరుకుంటున్నాము

## గొర్రెలనుఢీ కొట్టిన తుఫాన్ -ప్రమాదంలో సుమారు 30 గొర్రెల మృతి



ఎర్రవల్లి:జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో సమీపంలో శనివారం 44 జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న గొర్రెలను కర్నూల్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న తుఫాన్ అతివేగంతో ఢీకొట్టడంతో తిమ్మాపురం గ్రామానికి చెందిన శివ అంజనమ్మ కు 20 గొరెలు. అక్కడికక్కడే మృతి చెందాయి .వాటి విలువ సుమారు 2,00,000 ఉంటుందని కన్నీటి పర్యంతమైన యజమాని,విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య (౧+టా+ణజఖీూ) చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రమాద వివరాలను తెలుసుకొని పశుసంవర్ధక శాఖ అధికారులకు,వెటర్నరీ వైద్యాధికారులకు బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అలాగే జరిగిన నష్టంపై పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీమతి సరిత తిరుపతయ్య మాట్లాడుతూ, పశుపోషణపై ఆధారపడి జీవనం సాగించే కుటుంబాలకు ఇలాంటి ఘటనలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయని,బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

# ఈవీఎంల గోదామును తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి మహాబాబాబాద్ కురవి రోడ్ కలెక్టరేట్ దగ్గరలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు), వివిప్యాట్‌లు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. గోదాములో పటిష్ట భద్రత నడుమ భద్రపరిచిన ఈవీఎంలు, వివిప్యాట్‌లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామగ్రి నిల్వ ఉంచిన గదులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతా వ్యవస్థలను సమీక్షించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు.ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గురురావు లింగంపల్లిలో నీటి ఎద్దడిబ్నివారణ



నారాయణపేట జూన్ 6 :మాగనూరు మండల.గురురావు లింగంపల్లి లో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ విధులనుంచి తాగినీటి నూతన బోరును కోసం మంత్రిగారి ఆదేశాలతో శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, సర్పంచ్ మహాదేవమ్మ. ఉప సర్పంచ్ సిద్దు, మండల ఎం పి ఓ కళ్యాణి , పంచాయత్ సెక్రెటరీ మల్లేష్,వార్డు సభ్యులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు..మంత్రి వాకిటి. శ్రీహరి కి ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు.

# ప్రీ ప్రైమరీ కేంద్రాలనుఅంగన్వాడీ లకు అప్ప చెప్పాలి



నారాయణపేట జూన్ 6:ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య కేంద్రాలను అంగన్వాడీలకు అప్పజెప్పాలి ని వాటిని ప్రత్యేకంగా నిర్వహించే పద్ధతిని ప్రభుత్వం మానుకో వాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు కృష్ణ మండలం నాయకురాలు మల్లమ్మ, సి ఆర్ గోవింద్ రాజ్ సిఐటియు జిల్లా అధ్యక్షులు లీలావతి రాగసుధ డిమాండ్ చేశారు. శనివారం రోజు కృష్ణ మండ లం ఎంఈఓ నిజముద్దీన్, తాసిల్దార్ లకు వేరువేరుగా వినతిపత్రులు అందజే అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటి యు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా అంగ న్వాడీల కేంద్రాలకు ఎసరు పెట్టే కార్యక్రమాన్ని కి పూనుకున్నదని విమర్శిం చారు. అందులో భాగంగా ప్రీ ప్రైమరీ స్కూళ్లను, పిఎం శ్రీవిద్యను ప్రవేశపెడుతు న్నారని అన్నారు. అంగన్వా డీలకు నష్టం కలిగించే ప్రీ ప్రైమరీ స్కూల్ పీఎం శ్రీవిద్య ను గ్రామాలలో అమలు చెయ్యమని వాటిని అంగ న్వాడీలకు అప్పజె ప్పాలన్నారు. అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు కనీస వేతనం 26 వేల రూపాయ లు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫె స్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని హామీలన్నీ అమ లు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లమ్మ, రాగ సుధా, లక్ష్మి, లీలావతి, మహేశ్వరి పి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8వ తేదీ సోమవారం నిర్వహించే

ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష. షేక్



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ వార్డు సభల నిర్వహణ, ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాలలో అధికారులు అందరూ పాల్గొంటున్నందున ఈనెల 8వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గుర్తించి సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదు అని కోరారు. తదుపరి వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# ఉపాధి -ఉద్యోగాలకై శిక్షణ

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ): జూన్ -6 : శిక్షణ, ఉపాధి మరియు ఉద్యోగ కల్పన కార్యక్రమం ఎఫ్ వై -2026-27శిక్షణ కోసం శిక్షణ భాగస్వాముల ఎంపిక చేయనున్నారు. తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్, మైనారిటీల సంక్షేమ విభాగం, యొక్క ట్రైనింగ్ ఎంప్లాయ్‌మెంట్ ఢ ప్లేస్మెంట్ ప్రోగ్రామ్ పథకం క్రింద ఎన్ ఎస్ డి సి , టాస్క్ , ఇ జి ఎం ఎం, మెప్మా, ఎన్ ఐ - ఎన్ ఎస్ ఎన్ ఇ , తో ఎంపానెల్ చేసిన భాగస్వవములను ఆహ్వానిస్తున్నారు , డి డి యు జి కె వై, పి ఎం కె వై, పి ఎం కె వి వై, పి ఎం కె కె మరియు కేంద్ర ప్రభుత్వ మైనారిటీల వ్యవహారాల మంత్రిత్వ శాఖ శిక్షణ భాగస్వామిగా పరిగణించబడుతుంది.ఎంచుకున్నశిక్షణా భాగస్వాములు ఎఫ్ వై -2026-27 కోసం శిక్షణా కార్యక్రమాన్నిఅమలు చేయడానికి ఎండి, టి జి సి ఎం ఎఫ్ సి తో ఎం వో యూ లోకిప్రవేశిస్తారు. విద్యార్థుల సమీకరణ మరియు విద్యార్థుల దరఖాస్తు యొక్క పరిశీలన యొక్క బాధ్యత శిక్షణ భాగస్వాములచే తీసుకోవాలి. సంబంధిత జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి చే ధృవీకరించబడుతుంది.అర్హత కలిగిన శిక్షణా భాగస్వాములు జూన్ 8 వ తేది నుండి జూన్ 14 తేదీ సాయంత్రం 5.00 వరకు. ప్రతిపాదనల యొక్క 2 సెట్లలో హార్డ్ కాపీలను మేనేజింగ్ డైరెక్టర్ టి జి సి ఎం ఎఫ్ సి, హైదరాబాద్ కార్యాలయం నందు సమర్పించాలని సంబంధిత అధికారి సూచించారు.

# పత్రికా విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సమన్వయ సమావేశం

-జట్ల ఫిక్చర్స్ ఖరారు, క్రీడా స్ఫూర్తి, ఐక్యతకు వేదికగా టోర్నమెంట్




సైబరాబాద్, జూన్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పత్రికా విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన జట్ల ఫిక్చర్స్, మ్యాచ్ షెడ్యూల్ ఖరారు కార్యక్రమం శుక్రవారం సాయంత్రం సైబరాబాద్ సీపీ కార్యాలయం లోని మినీ హాల్‌లో నిర్వహించారు. సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు చెందిన రిపోర్టర్లు, జట్ల కెప్టెన్లు, ప్రతినిధులు హాజరయ్యారు. పత్రికా విలేకర్లలో క్రీడా స్ఫూర్తి, పరస్పర స్నేహభావం, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే 10 జట్లకు డ్రా నిర్వహించి మ్యాచ్‌ల ఫిక్చర్స్‌ను ఖరారు చేశారు. పోటీలను నాకౌట్ పద్ధతిలో నిర్వహించ నున్న నేపథ్యంలో కొన్ని జట్లకు బైలు కూడా నిర్ణయించారు. ఈ సందర్భంగా జట్ల కూర్పు, ఆటగాళ్ల జాబితా, జెర్సీలు, లోయర్ల సైజులు, డ్రెస్ కలర్స్, మ్యాచ్‌ల నిర్వహణ సమయాలు, గ్రౌండ్ ఏర్పాట్లు, అంపైరింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు మీడియా ప్రతినిధులు పలు సూచనలు అందించారు. అలాగే మ్యాచ్‌లలో ఉపయోగించే బంతులు, జట్ల డ్రెస్ కలర్స్, పోటీల నిర్వహణకు సంబంధించిన ఇతర సాంకేతిక అంశాలపై కూడా సమావేశంలో చర్చించి తుది నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ సంజీవ్ మాట్లాడుతూ.. మీడియా ప్రతినిధులు, పోలీసు శాఖ మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు రిపోర్టర్లలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే వేదికగా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిలవనుందని తెలిపారు. సీఏఆర్ డీసీపీ సంజీవ్, సంప్రదించవలసిన నంబర్: 8712663033.

# పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

-- తెలంగాణ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్..




వనపర్తి లోకలం గైడ్ జూన్ 6 :(అంబటిస్వామి ప్రతినిధి).జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు అత్యంత వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కే శివకుమార్ నాయుడు ఆదేశించారు. తెలంగాణ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు శనివారం నాడు వనపర్తి జిల్లాలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న పలు నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్టుల విషయంలో భూసేకరణ పనులు పూర్తి చేయడం ప్రథమ ప్రాధాన్యతగా పనిచేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా సూచించినట్లు తెలిపారు. ఆ దిశగా జిల్లాలోని రెవెన్యూ, నీటి పారుదల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టులకు కీలకమైన ప్రాంతాల్లో భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసారంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని జిల్లాల్లో పర్యటించి నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో గణపసముద్రం ప్రాజెక్టులో భాగంగా పెండింగ్లో ఉన్న 197 ఎకరాల భూసేకరణకు గాను 164 ఎకరాలకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, రైతులను ఒప్పించి అవార్డు కూడా త్వరగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కర్నె తాండ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ 17 ఎకరాల భూసేకరణకు సంబంధించి సోమవారంలోగా ప్రతిపాదనలు పంపాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద ప్యాకేజ్ 29 కు సంబంధించి మైనర్ కెనాల్స్ 77 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్ త్వరగా పూర్తిచేసి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. ఘనపూర్ బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి 30 ఎకరాల భూమికి సంబంధించి పెగ్ మార్కింగ్ పూర్తిచేసి, ఎస్ డి ఆర్ స్టేజి లో ఉన్న 60 ఎకరాలకు కూడా త్వరగా నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించారు. బుద్ధారం పెద్ద చెరువుకు సంబంధించి నోటిఫికేషన్ జారీచేసిన 101 ఎకరాల భూమికి సంబంధించిన రైతులతో మాట్లాడి అవార్డు వేగంగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాన్ చెరువుకు సంబంధించి చందాపూర్, సవాయిగూడెం, పెద్దగూడెం గ్రామాల పరిధిలో అటవీ భూమి అంశంపై అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పర్వేష్ పోర్టల్ లో త్వరగా అనుమతులు పొందే విధంగా చూసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో భూసేకరణలో భాగంగా అవార్డ్స్ జారీ చేసిన వాటికి సంబంధించి టోకెన్స్ రైస్ చేస్తే త్వరితగతిన నగదు బదిలీ అయ్యే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ రహీముద్దీన్ , ఎస్ ఈ చంద్రశేఖర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సర్వే ఏడి శ్రీనివాసులు, ఇతర రెవెన్యూ అధికారులు, ఇతర నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సురభి మెడికల్ కాలేజీలో షీ టీమ్ అవగాహన సదస్సు

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని సీపీ రష్మి పెరుమాళ్ సూచన




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 6:ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో సురభి మెడికల్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా



సీపీ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ వైద్యులు, పోలీసులు 24 గంటలూ ప్రజల సేవలో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం “డిజిటల్ అరెస్ట్” పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పరిమితంగా పంచుకోవాలని, ఆన్‌లైన్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్...

# మియాపూర్ ఫ్లైఓవర్, సీఎంసీ ప్రధాన కార్యాలయానికి జూన్ 8న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన

-శేరిలింగంపల్లి అభివృద్ధికి రూ.2,000 కోట్ల పనులు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యం..పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





సైబరాబాద్, జూన్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ చౌరస్తా నుంచి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు రూ.530 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఆరు లేన్ల ద్విమార్గ ఫ్లైఓవర్, హఫీజ్‌పేట్-మియాపూర్, బాచుపల్లి- ఆల్విన్ కాలనీ మార్గాల్లో ఏకమార్గ అండర్‌పాస్‌లు, అలాగే సీఎంసీ ప్రధాన కార్యాలయం సహా పలు అభివృద్ధి పనులకు జూన్ 8వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమం నేపథ్యంలో సభా ప్రాంగణం, పనుల స్థలాలను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, సీఎంసీ కమిషనర్ సృజన, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డీసీ బాలకృష్ణ, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రాజెక్టు బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ..మియాపూర్ ఫ్లైఓవర్ నిర్మాణంతో మియాపూర్, చందానగర్, హఫీజ్‌పేట్, బాచుపల్లి ప్రాంతాల ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ఇంధన పొదుపు కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు రూ.2,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రూ.530 కోట్ల మియాపూర్ ఫ్లైఓవర్, రూ.459 కోట్ల గచ్చిబౌలి ఐటీ జంక్షన్ ఫ్లైఓవర్, రూ.220 కోట్ల ఖాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్, రూ.308 కోట్ల లింగంపల్లి ఆర్వోబీ ఫ్లైఓవర్, రూ.200 కోట్ల యంగ్ ఇండియా సమగ్ర పాఠశాల, రూ.100 కోట్ల కోర్ అర్బన్ పాఠశాలల వంటి ప్రాజెక్టులు ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జూన్ 8న జరిగే శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ అధికారులు శ్రీకాంతిని, గోవర్ధన్, రూపదేవి, దుర్గాప్రసాద్, వరుణ్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.


# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ స్వాగతించదగిన నిర్ణయం

-అక్రిడేషన్‌తో పాటు మీడియా ఐడీ కార్డులకు గుర్తింపు ఇవ్వాలి

-అక్రిడేషన్ లు ఉన్న జర్నలిస్టులందరి పిల్లలు కాలేజీలు చేస్తున్నవారే

-ఉన్నత విద్యకూ రాయితీ వర్తింపజేయాలని డిమాండ్



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER
RANGA REDDY DISTRICT

Proc. Rc. No. Spl/DEO-RR/2026 Date: 05-06-2026

Sub: School Education – Ranga Reddy District – Providing fee concession to the children of Working Journalists studying in Private Unaided Schools – Orders issued for the academic year 2026-27– Reg.

Ref: Representation dated 04-06-2026 received from the Telangana State Union of Working Journalists, Rangareddy District Unit.

The Telangana State Union of Working Journalists, Rangareddy District Unit, in the reference cited, has submitted a representation requesting continuation of fee concession to the children of working journalists studying in Private Unaided Schools for the academic year 2026-27.

In this regard, it is informed that, as per the existing Government guidelines, working journalists are eligible for concession of up to 50% in school tuition fees for their children. The same shall be extended for the academic year 2026-27 also.

Accordingly, all the Private Unaided Schools functioning in Rangareddy District are hereby instructed to provide fee concession up to 50% to the children of working journalists serving in any part of Rangareddy District, subject to verification of valid accreditation cards issued by the Government of Telangana.

Further, all the Mandal Educational Officers are instructed to communicate these orders to all Private Unaided Schools under their jurisdiction and ensure strict implementation of the same.

District Educational Officer
RANGA REDDY DIST.

To:
All the Private Unaided Schools functioning in Rangareddy District through the Mandal Educational Officers concerned.

Copy to:
- All Mandal Educational Officers in the District.
- Telangana State Union of Working Journalists, Rangareddy District Unit.

రంగారెడ్డి, జూన్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలలో 50 శాతం ఫీజు రాయితీ కొనసాగిస్తూ రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను జర్నలిస్టులు స్వాగతించారు. అయితే ఈ సదుపాయాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ రాయితీని అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టుల పిల్లలకు మాత్రమే పరిమితం చేయడం వల్ల మీడియా రంగంలో పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టుల కుటుంబాలు ఈ ప్రయోజనానికి దూరమవుతున్నాయని వారు పేర్కొంటున్నారు. గుర్తింపు పొందిన పత్రికలు, టీవీ ఛానళ్లు, డిజిటల్ మీడియా సంస్థలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వారి సంస్థలు జారీ చేసిన చెల్లుబాటు అయ్యే ఐడీ కార్డులను కూడా గుర్తించి ఫీజు రాయితీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రిడేషన్ కార్డుల కేటాయింపులో పారదర్శకత ఉండాలని, కొంతమంది జర్నలిస్టుల వాదనలు ఇలా ఉన్నాయి, అక్రిడేషన్ కోసం ప్రయత్నించే సమయంలో ఒక అక్రిడేషన్ 20 వేల నుండి 30 వేలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఈ అంశాలపై ప్రభుత్వము లేదా ఉన్నతాధికారులు స్వతంత్ర విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ఒక్కో మీడియా సంస్థకు ఎన్ని అక్రిడేషన్ కార్డులు కేటాయిస్తున్నారో బహిరంగంగా వెల్లడించాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు. ఏ మీడియాలో పనిచేయని వ్యక్తుల చేతిలో అక్రిడేషన్ లు ఉంటున్నాయి, నాకు తెలిసిన పాస్పోర్ట్ బ్రోకర్ దగ్గర అక్రిడేషన్ ఉన్నది, చూపించారు. అదేవిధంగా, ప్రస్తుతం జారీ చేసిన ఉత్తర్వులు పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టుల పిల్లలలో చాలామంది ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, ఇతర ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తున్నారని జర్నలిస్టులు పేర్కొంటున్నారు. పాఠశాల విద్యతో పాటు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు కూడా ఫీజు రాయితీ సదుపాయాన్ని విస్తరించాలని వారు కోరుతున్నారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పాఠశాల స్థాయికే పరిమితం కాకుండా ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ తదితర ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా ఫీజు రాయితీ అందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నామని, అదే సమయంలో అర్హులైన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఈ ప్రయోజనాలు అందేలా నిబంధనలను మరింత సడలించి అమలు చేయాలని వారు కోరుతున్నారు.

# ఆర్.సి.పురం పిఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని మహిళ

-బంధువుల ఆచూకీ కోసం ప్రజల సహకారం కోరుచున్న పోలీసులు



సైబరాబాద్, జూన్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఆర్.సి.పురం పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 40 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తుతెలియని మహిళ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, ప్రమాదం అనంతరం మహిళ స్పృహలో ఉన్న సమయంలో తాను సుల్తాన్‌పూర్ ప్రాంతానికి చెందినదని, తన ఇద్దరు కుమారులు బహదూర్‌పుర ప్రాంతంలోని ఓ మదర్సాలో చదువు తున్నారని తెలిపింది. అనంతరం ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు, పూర్తి చిరునామా లేదా ఇతర వివరాలను వెల్లడించలేకపోయింది. గాయపడిన మహిళ ముస్లిం సమాజానికి చెందిన వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. ఆమె గుర్తింపు కోసం పోలీసులు విస్తృతంగా ప్రయత్నాలు చేపట్టారు. ప్రస్తుతం ఆమె ధరించిన దుస్తులు నీలం రంగు జీన్స్ ప్యాంటు, నీలం రంగు టీ-షర్ట్, నలుపు రంగు జెర్కిన్‌గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మహిళకు సంబంధించిన వివరాలు తెలిసిన వారు లేదా ఆమె కుటుంబ సభ్యుల ఆచూకీ తెలిసిన వారు వెంటనే ఆర్.సి. పురం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు:ఎస్‌హెచ్‌ఓ, ఆర్.సి.పురం పోలీస్ స్టేషన్: 8712663190, 8712663199.

### ఎండ తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

# డీఎంహెచ్‌వో డాక్టర్ ధనరాజ్

మీర్జాపూర్ పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ -- వడదెబ్బ నివారణ చర్యలు, ఆరోగ్య సేవల మెరుగుదలపై అధికారులకు ఆదేశాలు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 6:జిల్లాలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ సూచించారు. శుక్రవారం మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఉద్యోగుల హాజరు పట్టిక, రికార్డులు, ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు వడదెబ్బ నివారణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. గ్రామాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఉపకేంద్రాలు, పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తుడవాలని, ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, కొబ్బరి నీరు లేదా నిమ్మరసం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే 108 అంబులెన్స్ సేవల ద్వారా సమీప ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవసరం లేకుండా ఎండలో తిరగవద్దని, బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ, గొడుగు, చెప్పులు ధరించాలని, కాటన్ దుస్తులు వేసుకోవాలని సూచించారు. ప్రయాణాల సమయంలో ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలను వెంట తీసుకెళ్లాలని చెప్పారు.అలాగే ఆరోగ్య కేంద్రాల్లో నార్మల్ ప్రసవాల సంఖ్య పెంచడం, తల్లి-శిశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించడం, వ్యాధి నిరోధక టీకాలను 100 శాతం లక్ష్యంతో అందించడం, 30 ఏళ్లు పైబడిన వారికి ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహించడం, అవసరమైన మందులు అందించి ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు.అత్యవసర మందులు, ఐవీ ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచుకోవాలని, అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, జాతీయ-రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల వివరాలను సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. టెలి మెడిసిన్ సేవలను మరింత విస్తరించి ప్రజలకు చేరువ చేయాలని తెలిపారు.ఆరోగ్య సిబ్బంది డ్రెస్ కోడ్, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీలో వైద్యాధికారి డాక్టర్ మైమునా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను విస్మరిస్తున్న మోడీ ప్రభుత్వం

-పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి - సింగరేణి డిప్యూటీ తహసీల్దార్ కు విన్నతి పత్రం అందజేత

-అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆల్ ఇండియా కమిటీ డివిజన్ కార్యదర్శి జీ. తేజ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 6 : సింగరేణి మండలంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం అల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సింగరేణి మండల డిప్యూటీ తహసీల్దార్ కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ 2026 వ్యవసాయ సీజన్ ప్రారంభంలో రాష్ట్రంలో ఎల్ ని నో ప్రభావంతో ఏ ఏ ప్రాంతాలలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయో వాతావరణ శాఖ ప్రకటించింది. వ్యవసాయానికి మూలం విత్తనం లేనిదే వ్యవసాయం లేదు , వ్యవసాయ ఆధారిత ఆయా ప్రాంతాలకు రైతాంగానికి సరిపడినన్ని పూర్తి సబ్సిడీ పై ఏ ఏ విత్తనాలు అవసరాన్ని బట్టి ఇవ్వాలి అనీ అలాగే రాష్ట్రంలో 7.46 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం కాగా కేవలం 1.62 లక్షల క్వింటాళ్లు సబ్సిడీపై సరఫరా చేస్తుంది . హైబ్రిడ్ జొన్న , మొక్కజొన్న 75 % , చిరుధాన్యాలు 50% , పప్పు ధాన్యాలు 30% , సెనగ 25 % , వేరుశెనగ , నువ్వులు 40 % , మినుము , కందులు , సబ్సిడీపై అందించాల్సి ఉండగా పూర్తిస్థాయిలో అందడం లేదు . ఏజెన్సీ ప్రాంతాలలో 90 % సబ్సిడీపై ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ కారేపల్లి , కామేపల్లి మండలాల్లో రైతులందరికీ సబ్సిడీపై ఇవ్వడానికి అనేక అన్ని రకాల విత్తనాలు ఇవ్వాలని ఏ యు కె ఎస్ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది . ఈ కార్యక్రమంలో(ఏ ఐ యు కే ఎస్ ) ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు పుల్లకాని సత్తిరెడ్డి , అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వడ్డే వెంకటేశ్వర్లు , అఖిలభారత ఐక్య రైతు మండల కమిటీ సభ్యులు బాల్ బి బాలు నాయక్ , అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యుడు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మరో రెండు రోజుల్లో రాష్ట్రాని తాకనున్నా రుతుపవనాలు..

--- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి ..

--- సీ ఎం తో ఈ నెల 9న మండల మహిళా సమాఖ్య ఆర్టీసీ బస్సుల ప్రారంభం..

-- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 6 :(అంబటిస్వామి ప్రతినిధి)..మరో రెండు రోజుల్లో రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి ద్వారా మండల మహిళా సమాఖ్య ఆర్టిసి బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు వరి కొనుగోలు ప్రక్రియ, జూన్, 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్ర మంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని లారీలు అన్ని కొనుగోలు కేంద్రాల నుండి వడ్లు తరలింపు కే పెట్టాలని ఆర్టీవో ను ఆదేశించారు. తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేవిధంగా చూడాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని 15 మండలాల మహిళా సమాఖ్యలకు ఇప్పటికే 14 ఆర్టీసీ బస్సులు మంజూరు చేయడం జరిగింది. అన్ని బస్సులు ఆయా మండలాల నుండి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4.00 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని పి.డి డిఆర్డీ ఓ ఉమాదేవి ను ఆదేశించారు. మహిళలకు మార్గమధ్యంలో భోజనాలు, తాగు నీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్, పి.డి డిఆర్డిఒ ఉమాదేవి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి బి రాణి, సివిల్ సప్లై సంస్థ మార్కెటింగ్ అధికారి ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ, వార్డు సభలు

తాగునీటి అవసరాల కోసం

త్వరలో నిజాంసాగర్ ద్వారా నీటి విడుదల

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి --

పంటల మార్పిడి ఆవశ్యకతను గుర్తించాలి

హుమ్నాపూర్ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 06 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్థానిక సర్పంచ్ అప్పిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జయజయహే తెలంగాణ గీతాలాపనతో సభకు శ్రీకారం చుట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. పంటల మార్పిడి, సరైన మోతాదులో ఎరువుల వినియోగం, రక్షిత మంచినీటి సరఫరా, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాల సంరక్షణ, విరివిగా మొక్కల పెంపకం, పర్యావరణ



సమతుల్యాన్ని కాపాడడం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, వానాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉన్నదని గుర్తు చేశారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున, తక్కువ సాగు నీటి అవసరం కలిగిన పంటలను విత్తుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం నోటిఫై చేసిన ఆయా పంట రకాలనే సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ దోహదపడుతుందని తెలిపారు. కాగా, వర్షాభావ పరిస్థితులు తలెత్తినా కూడా బోధన్, నిజామాబాద్ పట్టణాలు, నిర్దేశిత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రానున్న రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయించి, బెల్లాల్ చెరువులోకి మళ్లించడం జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈగలు, దోమల వ్యాప్తిని నివారించవచ్చుని, తద్వారా వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ బోర్డుపై ముఖ్యమైన తేదీలు, ఇతర వివరాలు రాస్తూ అవగాహన కల్పించారు. జూన్ 25 నుండి బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని, వారికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు. గ్రామ సభలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, ఏసీపీ శ్రీనివాస్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రశాంత్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు చెక్

## విద్యార్థులతో గ్రీన్ ర్యాలీ నిర్వహించిన

# కాలుష్య నియంత్రణ మండలి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 6:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజులు" కార్యక్రమంలో భాగంగా శనివారం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ఇందిరానగర్ కాలనీ పాఠశాల విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం విద్యార్థులతో కలిసి గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు "సే నో టు ప్లాస్టిక్", "ప్లాస్టిక్ లిట్టర్ నిర్మూలిద్దాం", "పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" వంటి నినాదాలతో ఇందిరానగర్ కాలనీ, మార్కెట్ రోడ్ ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టి ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఏ. రాజ ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త టి. రవీందర్, ఎన్జీవో సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ శాస్త్రవేత్త టి. రవీందర్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, పాఠశాల స్థాయి నుంచే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా నార సంచులు, బట్ట సంచులు, విస్తరాకులతో తయారు చేసిన ప్లేట్లు, చెక్కతో తయారు చేసిన గ్లాసులు, చెంచాలు, మట్టి పాత్రలు వంటి పర్యావరణ హిత వస్తువులను వినియోగించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, నేలను అందించేందుకు అందరూ పర్యావరణ అనుకూల జీవన విధానాలను అవలంబించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు క్యాపులు, బట్ట సంచులు పంపిణీ చేశారు.

# 12 ఏళ్ల సాత్విక్‌కు విజయవంతంగా న్యూరోమస్కులర్ స్కోలియోసిస్ శస్త్రచికిత్స




కుత్బుల్లాపూర్ జూన్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి)8 గంటలపాటు సాగిన క్లిష్ట ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ బాలగాని స్పైనల్ ఒ ఆర్థో హాస్పిటల్ వైద్య బృందంతూప్రాన్ మండలంలోని ములుగు గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలుడు సాత్విక్ తీవ్రమైన న్యూరోమస్కులర్ స్కోలియోసిస్ (వెన్నెముక వైకల్యం) సమస్యతో బాధపడుతుండగా, గుండ్లపోచంపల్లి, కొంపల్లిలోని డాక్టర్ బాలగాని స్పైనల్ ఒ ఆర్థో హాస్పిటల్‌లో విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించినట్లు ఆసుపత్రి చీఫ్ స్పైన్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బాలగాని తెలిపారు.సాత్విక్ వెన్నెముక తీవ్రంగా వంకర తిరగడంతో నడవడం, కూర్చోవడం వంటి సాధారణ కార్యకలాపాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత క్లిష్టమైన న్యూరోమస్కులర్ స్కోలియోసిస్ శస్త్రచికిత్సను చేపట్టినట్లు తెలిపారు.సుమారు 8 గంటలపాటు సాగిన ఈ శస్త్రచికిత్సలో 8 మంది నిపుణులైన వైద్యులు, అనస్థీషియా మరియు న్యూరో మానిటరింగ్ బృందాలు పాల్గొన్నాయని వెల్లడించారు. వెన్నెముక వైకల్యాన్ని సరిచేసేందుకు ప్రత్యేకమైన పెడికల్ స్క్రూలు, రాడ్‌లను అమర్చి వెన్నెముకను సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు తెలిపారు.అలాగే శస్త్రచికిత్స సమయంలో నాడీ వ్యవస్థ పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు అత్యాధునిక ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ (× ఐ ఓ ఎన్ ఎం) సాంకేతికతను వినియోగించినట్లు పేర్కొన్నారు. ఈ సాంకేతికత ద్వారా శస్త్రచికిత్స మరింత సురక్షితంగా నిర్వహించగలిగామని తెలిపారు.శస్త్రచికిత్స అనంతరం సాత్విక్ ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని, వెన్నెముక వైకల్యం గణనీయంగా సరిదిద్దబడటంతో ప్రస్తుతం బాలుడు సాధారణంగా నడుస్తున్నాడని డాక్టర్ శ్రీనివాస్ బాలగాని వెల్లడించారు.అత్యాధునిక వైద్య సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం మరియు సమగ్ర చికిత్సా విధానాల ద్వారా సంక్లిష్టమైన వెన్నెముక సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్స మరోసారి తమ ఆసుపత్రి నైపుణ్యాన్ని చాటిచెప్పిందన్నారు.

# ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు కూరగాయలు, పండ్లు, చికెన్ సరఫరాపై టెండర్ ప్రక్రియ ప్రారంభం

నాసిరకం సరుకులు సరఫరా చేస్తే కఠిన చర్యలు -- మూడేళ్లపాటు టెండర్లకు అనర్హత : ఐటిడిఏ పీవో హెచ్చరిక



భద్రాచలం : లోకల్ గైడ్ (భద్రాద్రి జిల్లా బ్యూరో) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం పోషకాహారం, అన్ని వసతులు కల్పిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ తెలిపారు. శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 115 ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పీఎంహెచ్ హాస్టళ్లు, అలాగే 32 గురుకుల విద్యాలయాలకు తాజా కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్ సరఫరా చేయడం, క్యాటరింగ్, స్వీపింగ్, శానిటేషన్ సేవల నిర్వహణకు సంబంధించి టెండర్ బాక్సులు తెరిచి టెండర్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని విద్యాసంస్థలకు సరుకులు సరఫరా చేసేందుకు సుమారు 278 మంది ఏజెన్సీదారులు టెండర్లు దాఖలు చేశారని తెలిపారు. అతి తక్కువ ధరలు కోట్ చేసిన అర్హత కలిగిన ఏజెన్సీలను కమిటీ సభ్యుల సమక్షంలో ఎంపిక చేస్తామని చెప్పారు. ప్రభుత్వ నూతన మెనూ ప్రకారం వారానికి మూడు సార్లు తాజా కూరగాయలు, చికెన్, మటన్ సరఫరా చేయాలని, వారంలో ఐదు రోజులు అరటిపండ్లు, రెండు రోజులు ఇతర పండ్లు తప్పనిసరిగా అందించాలని సూచించారు. విద్యాసంస్థల్లో నాసిరకమైన సరుకులు సరఫరా చేసినట్లు ఫిర్యాదులు వచ్చినా, ఆకస్మిక తనిఖీల్లో అలాంటి విషయాలు వెలుగుచూసినా సంబంధిత ఏజెన్సీలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు మూడు సంవత్సరాలపాటు ట్రైబల్ వెల్ఫేర్ టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్‌లిస్ట్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, ఈఈ మధుకర్, ఆర్సీఓ అరుణకుమారి, డీఎం జీసీసీ సమ్మయ్య, ఏసీఎంఓ రమేష్, భద్రాచలం ఏటిడీఓ అశోక్ కుమార్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్ఎంలు, సిబ్బంది, ఏజెన్సీ యజమానులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘనంగా ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు



చర్ల : లోకల్ గైడ్ :మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలను చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఎంపీ బలరాం నాయక్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపీ పోరిక బలరాం నాయక్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండవ రాయుడు, ఇర్రసవడ్ల రాము, రంగు నరసింహమూర్తి, గూడపాటి సుదర్శన్, సత్తిబాబు, కల్లూరి నాగేశ్వరరావు, వీరభద్రం, ఖాజం విజయభాస్కర్, సర్లం బిక్షపతి, సున్నం గంగరాజు, మడకం రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ "ప్రజా సేవలో ముందుండే నాయకుడు పోరిక బలరాం నాయక్కు జన్మదిన శుభాకాంక్షలు" తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లకి స్థల పరిశీలన అధికారులు



నారాయణపేట జూన్ 6:కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విద్యుత్ శాఖ అధికారులు ధన వారంమాగనూరు మండలంలో అడవి సత్యవార్ , కొత్తపల్లి గ్రామాలకు మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్లకి స్థల పరిశీలన చేశారు.రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. అడవి సత్యవార్ సర్వేనెంబర్ 105, కొత్తపల్లి 247 సర్వేనెంబర్ లలో పరిశీలన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏ డి. విజయ భాస్కర్ , మాగనూరు ఏ ఈ గంగాధర్ మరి విద్యుత్ సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాంరెడ్డి, నర్సింహారెడ్డి, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.లిమండలంలో రెండు గ్రామాలకు విద్యుత్ సబ్స్టేషన్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీధర్ కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
## హెడ్ కానిస్టేబుల్ అర్జున్.



నారాయణపేట జూన్ 6:సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని మాగనూరు పోలీసులు సూచించారు. ఈ మేరకు మాగనూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులు మరియు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అర్జున్ పీసీలు సాయి కుమార్, మల్లేష్, హోంగార్డ్ నరసింహ పాల్గొని సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాట్సాప్, ఎస్ఎంఎస్, ఫోన్ కాల్స్ ద్వారా వచ్చే నకిలీ లింకులు, ఓటీపీ షేరింగ్, ఆన్లైన్ మోసాలు, ఫేక్ ఆఫర్లు, లాటరీలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత బ్యాంక్ వివరాలు ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను పొందిందని, సైబర్ నేరాల నివారణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్ 6:లోకల్ గైడ్ :త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి



రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి మాట్లాడుతూ, ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపి, సిపిఐ(ఎం), ఐ.ఎన్.సి., తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు ఎస్. సుబ్బారావు, వి. రామయ్య, ఎల్.సతీష్ బాబు, వి.రాజేష్, ఎన్.వీర బాబు, ఏ.గోపాల్, పాలడుగు టి.ఆర్. కృష్ణ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల
## చెల్లింపు కోసం ఈనెల 18న చలో హైదరాబాద్.

బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ వేముల సత్యమూర్తి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్06(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల చెల్లింపు జాప్యాన్ని నిరసిస్తూ ఈనెల 18న చలో హైదరాబాద్ మహాసభను విజయవంతం చేయాలని బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ వేముల సత్యమూర్తి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ, పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లలు ఎటువంటి ప్రభావాలు, సిఫారసులు లేకుండా, వివక్ష లేకుండా క్రమసంఖ్య ఆధారంగా చెల్లించాలని, ముందుగా పనులు చేసి, సంవత్సరాలుగా బిల్లు ల కోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టర్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అనేక మార్లు వినతి పత్రాలు సమర్పించిన నిమ్మకు నిరుత్తినట్టే వ్యవహరిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులవల్ల, బిల్లుల చెల్లింపులు ఆలస్యం కారణంగా అనేకమంది కాంట్రాక్టర్లు



తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడగా మరికొందరు గుండెపోటులకు గురవుతున్నారన్నారు. ఈ పరిస్థితి నిర్మాణరంగం భవిష్యత్తుకు తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. కాంట్రాక్టర్లు మాత్రమే కాదు కాంట్రాక్టు పనులపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది ఉద్యోగులు, ఇంజనీర్లు, సూపర్వైజర్లు, అకౌంటెంట్లు, యంత్రాల ఆపరేటర్లు, డ్రైవర్లు, కార్మికులు, నిర్మాణ సామాగ్రి సరఫరాదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇది కేవలం కాంట్రాక్టర్ల సమస్య మాత్రమే కాదు, నిర్మాణరంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షల మంది కుటుంబాలకు సంబంధించిన అత్యంత కీలకమైన సమస్యని అని,దీనిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూన్ 18న హైదరాబాద్ లో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంట్రాక్టర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ చైర్మన్ బి. సుగుణాకర్ రావు , మాజీ స్టేట్ చైర్మన్ కటుకూరి దేవేందర్ రెడ్డి , మాజీ స్టేట్ చైర్మన్ యూ. సురేందర్ , స్టేట్ అడ్వైసర్ కె. ప్రభాకర్ రెడ్డి, జనగాం సెంటర్ పాస్ట్ చైర్మెన్ ఇమ్మడి దేవేందర్ రెడ్డి, వరంగల్ సెంటర్ చైర్మెన్ మనోజ్ , జిల్లా నాయకులు, తోట రాజేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, ఎండి ఆదిల్,యాదవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు

-దశ దిన కార్యంకు 50 కేజీలా బియ్యం వితరణ

-వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 6 : మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన గోగ్గేలా నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. భాదిత కుటుంబానికి అండగా నాగరాజు దశ దిన కార్యక్రమం నకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు ఆధ్వర్యం లో స్థానిక నాయకులు బాధిత కుటుంబానికి 50 కేజీ ల బియ్యాన్ని వితరణ చేశారు . ఈ కార్యక్రమం లో కోమాట్లగూడెం సర్పంచ్ కె . జయసుధ , గుగులోత్ రాజు , బోడ సెట్రం , గుంపిడి నాగేశ్వరావు , రెడ్డబోయిన జగ్గయ్య , భూక్యా మాన్సింగ్ , కాటయ్య , తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక.



నారాయణపేట జూన్ 6: మాగనూరు మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీనిఎన్నుకన్నారు.నూతన అధ్యక్షుడిగా జి సురేష్ కుమార్ కొత్తపల్లి, ఉపాధ్యక్షులుగా ఓ నర్సింలు మాగనూరు , సంయుక్త కార్యదర్శిగా కళ్యాణం ఈరన్న వర్కూర్, కోశాధికారిగా జి గిరిధర్ కొత్తపల్లి, సభ్యులను మండల మాజీ అధ్యక్షులు శివలింగయ్య ఉదయ్ కుమార్ రామ్ గోపాల్ రవి ప్రకాష్ ల ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సురేష్ కుమార్ మాట్లాడు తూ సంఘం అభివృద్ధి కోసం పాటు పడతానని సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తానని తెలి యజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామా ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన



రైల్వే కాలనీ :లోకల్ గైడ్ :గ్రామపంచాయతీ లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని సర్పంచ్ లేతాకుల నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామ సభకు హాజరై ప్రసంగించారు.. ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణ నియమాలు యధావిధిగా,తప్పకుండా పాటించాలని,వర్షా కాలం నేపద్యంలో గ్రామంలో డెంగ్యూ,మలేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని పిలుపునిచ్చారు...మరియు ఈ గ్రామ సభకు హాజరైన వివిధ శాఖల అధికారులు తమ యొక్క డిపార్ట్మెంట్ వారీగా నివేదికలను గ్రామ సభలో ప్రజల ముందు ఉంచడం...అధికారులు ప్రజల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ గ్రామ సభలో సర్పంచ్ లేతాకుల నాగేంద్ర గారు, గ్రామ ఉప సర్పంచ్ బండి రమేష్ గారు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి డి ఉపేందర్, ఇరిగేషన్ జెఈ మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి, లైన్ మెన్ అశోక్ ,ఐకెపి సీసీ భాస్కర్,గ్రామ పాలనా అధికారులు ఉద్దండు,విష్ణు నారాయణ, ఏ యన్ యం సుజాత, అంగన్వాడీ టీచర్ ,ఆశా వర్కర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జూన్ 21న నిర్వహించే
## నీట్ పున పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లాలోని పరీక్షల కేంద్రంలోని అన్ని సదుపాయాలు సమకూర్చుకోవాలి

- వరి ధాన్యం వర్షాలకు తడవకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి మిల్లులకు గోదాములకు వరి ధాన్యం తరలించాలి



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ వికారాబాద్ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి నీట్ పునః పరీక్ష, యోగా దినోత్సవం, వరి ధాన్యం సేకరణ, మహిళా సమాఖ్యల ద్వారా కొనుగోలు చేసిన బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పరేడ్ గ్రౌండ్ లో ప్రారంభోత్సవం, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ , ఆసుపత్రుల అభివృద్ధి సొసైటీ సమావేశాలు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ... జూన్ 21న నిర్వహించే పరీక్షను ఏంటిఎ ( నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ) మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలన్నారు.అందుకు అనుగుణంగా జిల్లాలోని (5) పరీక్షల కేంద్రాల్లో అన్ని సదుపాయాలు సమకూర్చుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. రుతుపవనాల ప్రభావంతో వర్షాలు రావడం వల్ల వరి ధాన్యం తడిసే ప్రమాదం ఉందని, దానికి తగ్గట్టుగా జాగ్రత్తలు తీసుకొని వరి ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు, గోదాములకు చేరవేయాలని ఆయన పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. అవసరాలను బట్టి ట్రాన్స్ పోర్ట్ లారీల సంఖ్యను పెంచుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మొత్తం 19 మండల మహిళా సమాఖ్యల ద్వారా 19 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల మహిళా సమాఖ్యలు స్థిరమైన ఆదాయం పొందుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. జనవరి 9న పరేడ్ గ్రౌండ్ లో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమంలో భాగంగా అద్దె బస్సులను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే మహిళా సమాఖ్య సభ్యులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగునీరు సదుపాయంతో పాటు ఆశా వర్కర్ ప్రతి బస్సులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) కే వెంకటాచారి, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా విద్యాధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, నీట్ సిటీ కోఆర్డినేటర్ కే.సాయిలత, చీఫ్ సూపరింటెండెంట్ డి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి ఆర్ట్స్ కళాశాల విద్యార్థి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్06(లోకల్ గైడ్ న్యూస్):జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో మే 15 నుండి 25 వరకు నిర్వహించిన ప్రత్యేక జాతీయ సమైక్యత శిబిరంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్సీసీ క్యాడెట్ శివకుమార్ పాల్గొని ఉత్తమ క్యాడెట్‌గా ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు.ఈ సందర్భంగా శనివారం తన ఛాంబర్‌లో శివకుమార్‌ను అభినందించి సుంకరి జ్యోతి ప్రిన్సిపల్ మాట్లాడుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్యాడెట్ల మధ్య ప్రతిభ కనబర్చి ఉత్తమ క్యాడెట్‌గా గుర్తింపు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరింత విస్తరించేందుకు శివకుమార్ చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు.క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావనలను పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచారి జన్మదిన వేడుకలు



ఆమనగల్లు (లోకల్ గైడ్) జూన్ 6 రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో తల్లోజు ఆచారి జన్మదిన వేడుకలు అభిమానులు బిజెపి పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు పట్టణ పురవీధుల లో ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్తా వద్ద ఆచారి సతీమణి మున్సిపల్ కౌన్సిలర్ తల్లోజు గీత చారి భారీ గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం పట్టణంలోని మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణవాసులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కండె హరిప్రసాద్, కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజి గౌడ్, కండె సీత రాములమ్మ, కౌన్సిలర్లు ఎర్రవోలు మహేష్, ముక్తాల వెంకటయ్య, ప్రశాంత్ సునీత, నిరంజన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గ, మేడిశెట్టి శ్రీధర్, చెక్కల లక్ష్మణ్, విక్రమ్ రెడ్డి, కేకే, చెన్నకేశవులు పాల్గొన్నారు



## ఈవీఎంల గోదామును
## తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్06(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్ భవనం వెనుక ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు), వివిప్యాట్‌లు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శనివారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. గోదాములో పటిష్ట భద్రత నడుమ భద్రపరిచిన ఈవీఎంలు, వివిప్యాట్‌లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామగ్రి నిల్వ ఉంచిన గదులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతా వ్యవస్థలను సమీక్షించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు.ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, కుసుమ శ్యాంసుందర్, నాగబెల్లి రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, మణి, లక్ష్మణ్, ఎం.డి. నేహాల్ తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి.
## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 06 : ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. నీట్ (యూజీ)–2026 పునఃపరీక్ష నిర్వహణకు సంబంధించి ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలంగాణ ఇన్చార్జి అభిషేక్ సింగ్, హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నీట్ పరీక్ష దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన పరీక్ష అని పేర్కొన్నారు. గతంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో, ఈసారి నీట్ పరీక్ష నిర్వహణలో గోప్యత, భద్రత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియ, పరీక్షా కేంద్రాల నిర్వహణ తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.95 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, 208 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో ఎక్కువ సంఖ్యలో కేంద్రాలు ఉన్నందున ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రబీలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సీ.ఎస్ సమీక్ష జరిపారు. నిజామాబాద్ తదితర జిల్లాల్లో ధాన్యం సేకరణ పూర్తయిందని, మిగిలిన జిల్లాల్లో కూడా రెండు రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా సిఎస్ ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ నెల 9న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్టీసీ అద్దె బస్సులను పంపిణీ చేయడం జరుగుతుందని, అన్ని జిల్లాల నుంచి ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. మహిళా సంఘాల సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్స్ త్వరగా కుట్టించి ఇచ్చేలా చూడాలని సూచించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నీట్ పరీక్షను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ నెల 9న మహిళా సంఘాలకు హైదరాబాదులో జరిగే బస్సుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా నుంచి బయలుదేరే సభ్యులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ సాయన్న, డీఎవో వీరస్వామి, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, నీట్ పరీక్ష కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదల పక్షాన పోరాడిన మహానేత చండ్ర రాజేశ్వరరావు

ప్రజా ఉద్యమాలకు ఆయన జీవితం స్ఫూర్తి..ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 6.( లోకల్ గైడ్).పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత, భారత కమ్యూనిస్టు ఉద్యమ దార్శనికుడు స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ సత్యం అన్నారు. చండ్ర రాజేశ్వరరావు జయంతిసందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, చండ్ర రాజేశ్వరరావు జీవితం పేదలు, రైతులు, కార్మికుల సంక్షేమం కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీకగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగి దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు అపారమని కొనియాడారు. కష్టకాలాల్లో సైతం సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీని ముందుకు నడిపించిన గొప్ప నాయకుడిగా చండ్ర రాజేశ్వరరావు నిలిచారని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు,సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి,బొల్గురి నర్సింహా, బంటు వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య టి.వెంకటేశ్వర్లు,తూము బుచ్చిరెడ్డి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్ ఫ్లైఓవర్, ఆర్ఓబీ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

–సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం

సైబరాబాద్, జూన్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ నగర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలిచే పలు మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు జూన్ 8వ తేదీన సిఎం ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ కార్యక్రమాలు నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, పరిపాలనా సౌకర్యాల మెరుగుదల, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపుదిద్దుకున్నాయి. సాయంత్రం 5:00 గంటలకు కొత్తగూడలోని ఇజ్జత్‌నగర్ ముండికుంట చెరువు ప్రక్కన గల స్థలంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణ పనులకు ఎఱఎవఎ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యాలయ భవనం ద్వారా పౌర సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు వీలు కలగనుంది. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద నిర్వహించే కార్యక్రమంలో మియాపూర్ క్రాస్ రోడ్ నుంచి అల్విన్ క్రాస్ రోడ్ వరకు 6 లేన్ ద్విముఖ ఫ్లైఓవర్ నిర్మాణం, హఫీజ్‌పేట్ నుంచి మియాపూర్ వైపు, బాచుపల్లి నుంచి అల్విన్ వైపు అండర్‌పాస్‌ల నిర్మాణ పనులకు సిఎం శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా, లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని బ్రిడ్జి నంబర్.202 వద్ద 4 లేన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణం, గుల్మోహర్ జంక్షన్ నుంచి 2 లేన్ అప్ ర్యాంప్ నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టనున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే నగరంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## జడ్చర్ల సభలో ప్రజలకు ఒక్క హామీ కూడా ఇవ్వని ముఖ్యమంత్రి మాజీ ఎంపీపీ సుదర్శన్



మిడ్జిల్ జూన్ 6(లోకల్ గైడ్ ):శుక్రవారం జడ్చర్లలో జరిగిన ముఖ్యమంత్రి సభ ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని విమర్శించడానికే పరిమితమైందని శనివారం మాజీ ఎంపీపీ సుదర్శన్ విమర్శించారు. ప్రజలు ఎన్నో ఆశలతో ముఖ్యమంత్రి సభను ఎదురుచూశారని, అయితే కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు లేదా స్థానిక సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీలు ఇవ్వకపోవడం నిరాశ కలిగించిందని ఆయన పేర్కొన్నారు జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు తాగునీరు, సాగునీరు, ఉపాధి అవకాశాలు, రోడ్లు, విద్యా మరియు వైద్య సదుపాయాల మెరుగుదలపై ప్రకటనలు వస్తాయని ఆశించారని అన్నారు. కానీ సభలో ఎక్కువ సమయం రాజకీయ విమర్శలకే కేటాయించారని ఆరోపించారు."ప్రజల సమస్యలను పక్కనపెట్టి గత ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, పెండింగ్ ప్రాజెక్టుల పురోగతి, రైతుల సంక్షేమం, యువత ఉపాధి వంటి అంశాలపై స్పష్టమైన ప్రకటనలు చేయాల్సిన అవసరం ఉంది" అని సుదర్శన్ పేర్కొన్నారు.జడ్చర్ల ప్రాంత అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన హామీలు రాకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగించిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాలని, స్థానిక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సుదర్శన్ డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు.

## మియాపూర్ ఫ్లైఓవర్, ఆర్ఓబీ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

–సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం




సైబరాబాద్, జూన్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ నగర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలిచే పలు మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు జూన్ 8వ తేదీన సిఎం ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ కార్యక్రమాలు నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, పరిపాలనా సౌకర్యాల మెరుగుదల, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపుదిద్దుకున్నాయి. సాయంత్రం 5:00 గంటలకు కొత్తగూడలోని ఇజ్జత్‌నగర్ ముండికుంట చెరువు ప్రక్కన గల స్థలంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణ పనులకు ఎఱఎవఎ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యాలయ భవనం ద్వారా పౌర సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు వీలు కలగనుంది. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద నిర్వహించే కార్యక్రమంలో మియాపూర్ క్రాస్ రోడ్ నుంచి అల్విన్ క్రాస్ రోడ్ వరకు 6 లేన్ ద్విముఖ ఫ్లైఓవర్ నిర్మాణం, హఫీజ్‌పేట్ నుంచి మియాపూర్ వైపు, బాచుపల్లి నుంచి అల్విన్ వైపు అండర్‌పాస్‌ల నిర్మాణ పనులకు సిఎం శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా, లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని బ్రిడ్జి నంబర్.202 వద్ద 4 లేన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణం, గుల్మోహర్ జంక్షన్ నుంచి 2 లేన్ అప్ ర్యాంప్ నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టనున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే నగరంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఉచిత అంబలి పంపిణీ ముగింపు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ శనివారంతో ముగిసింది.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ల ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల బస్టాండ్,మార్కెట్,ఐబీ చౌరస్తా,హమాలివాడ,సిసిసి కార్నర్,శ్రీరాంపూర్ కాలనీ ఏరియాల్లో,లక్షెట్టిపేట టౌన్ లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను ముగింపు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్ లు మాట్లాడుతు అంబలి పంపిణీ కేంద్రాలను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 41రోజులు లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద 37రోజులు పంపిణీ చేయడం జరిగిందని,శాసన సభ్యులు మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధికి కోసం ఎంతో కృషి చేస్తున్నారని,మంచిర్యాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.ఈ అంబలి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సర్పంచ్లు,వార్డు మెంబర్లు,ప్రజాప్రతినిధులు నాయకులు,మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ ప్రతినిధులతో సైబరాబాద్ సీపీ సమావేశం

–విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు సాంకేతిక ఆధారిత స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్



సైబరాబాద్, జూన్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విద్యార్థుల రవాణాను మరింత సురక్షితంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్ అమలుపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎశీఖీశీతీ ఎం.రమేష్, ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు, ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులతో శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..విద్యార్థుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులను తరలించే ప్రతి వాహనంలో సీసీ కెమెరాలు, జీపీఎస్ ఆధారిత ప్రత్యక్ష స్థాన నిర్ధారణ వ్యవస్థలు, అత్యవసర భద్రతా పరికరాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. డ్రైవర్ల అర్హతలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు, నిర్వహణ ప్రమాణాలపై కఠిన పర్యవేక్షణ అవసరమని తెలిపారు. సైబరాబాద్ పోలీసులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సంయుక్తంగా రూపొందించిన స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్ ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, నిబంధనల అమలు, విద్యార్థుల భద్రత, అందుబాటు ధరలలో రవాణా సేవలు కల్పించడం ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ యాప్ ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయాణిస్తున్న వాహనం వివరాలు, డ్రైవర్ సమాచారం, డ్రైవింగ్ లైసెన్స్ స్థితి, వాహన ఫిట్‌నెస్, ప్రయాణ మార్గం, ప్రస్తుత స్థానం, అలాగే వాహనంలో విద్యార్థుల సంఖ్య పరిమితికి మించి ఉందా లేదా వంటి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అదేవిధంగా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా విద్యార్థుల రవాణా వాహనాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల అత్యవసర పరిస్థితులలో వేగంగా స్పందించడంతో పాటు విద్యార్థుల భద్రత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ప్రైవేట్ ట్రావెల్స్ ప్రతినిధులు ట్రాఫిక్ నిర్వహణ, అనుమతులు, లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను సీపీ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కారాలు చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్, శేరిలింగంపల్లి అదనపు డీసీపీ హనుమంతరావు, రవాణా ఇన్‌స్పెక్టర్ శీతల్ సోహన్, మేడ్చల్ డీటీఓ శ్రీనివాస్, ఆర్టీసీ డీఎం ప్రశాంత్, వెంకటేశం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంటా చౌరస్తాలో అన్నదానం.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి వాస్తవ్యులు చిప్ప నర్సయ్య సతీమణి చిప్ప విజయలక్ష్మి జ్ఞాపకార్థం పట్టణంలోని మార్కెట్ ఏరియాలో కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పేదల కోసం ఒకపూట అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు.ప్రతి ఒక్కరు ఏదో ఒక సందర్భంలో పేదల కోసం అన్నదానాలు చేపట్టడం గర్వనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్,కౌన్సిలర్ మత్తమారి రాయమల్లు,కాంగ్రెస్ నాయకులు నీలి కృష్ణ,రేగుంట రాజలింగు,కాసర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తమ పొలాల్లో ఉన్న గడ్డి, వరి కొయ్యలను కొంతమంది నిప్పు పెడుతున్నారు. రైతులతో అవగాహన సమావేశం



లోకల్ గైడ్ తెలంగాణ జిల్లా ప్రతినిధిమహబూబాబాద్ మండల పరిధిలోని ముడుపుగల్ గ్రామంలో గ్రామ పెద్దలు మరియు రైతులతో అవగాహన సమావేశం నిర్వహించిన మహబూబాబాద్ రూరల్ సిఐ అంజలి...కొంత మంది రైతులు తమ పొలాల్లో ఉన్న గడ్డి, వరి కొయ్యలను తొలగించడానికి తెలియక లేదా అనుకోకుండా మరియు కావాలనే కొంతమంది నిప్పు పెడుతున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో పొలాల్లో ఎండిపోయిన వరి కొయ్యలు, గడ్డి ఎక్కువగా ఉండటం వల్ల ఆ మంటలు వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న ఇతర రైతుల పంటలకు అంటుకుంటున్నాయి.దీని వలన మామిడి తోటలు, పామ్ ఆయిల్ తోటలు మరియు ఇతర వ్యవసాయ పంటలు దగ్ధమై రైతులకు తీవ్ర నష్టం కలుగుతోంది.అందువల్ల రైతులందరూ తమ పొలాల్లో గడ్డి, వరి కొయ్యలు లేదా ఇతర వ్యవసాయ అవశేషాలకు నిప్పు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరిన మహబూబాబాద్ రూరల్ సిఐ అంజలి...ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడినట్లయితే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన మహబూబాబాద్ రూరల్ సిఐ అంజలి. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 2027 నాటికి వ్యవసాయ విశ్వవిద్యాలయం 10 లోపు ర్యాంక్ సాధిస్తుంది




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని వివిధ వ్యవసాయ కళాశాలలకి అసోసియేట్ డీన్స్ గా,పరిశోధనా స్థానాల అసోసియేట్ డైరెక్టర్లు గా నూతనం గా నియమితులైన ఎస్ సీ, ఎస్ టీ ఫ్యాకల్టీ సభ్యుల అభినందన, సన్మాన సభ రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో శనివారం జరిగింది. మొత్తం 16 మంది అసోసియేట్ డీన్స్, అసోసియేట్ డైరెక్టర్ స్ ఆఫ్ రీసెర్చ్ లో ఎనిమిది మంది ఎస్.సి, ఎస్టీ లే నియమితులవ్వడం వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఇదే తొలిసారి. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయం ఎస్ సీ, ఎస్టీ సెల్, విశ్వ విద్యాలయం బోధన, బోధనేతర ఎస్ సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య హాజరయ్యారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి హాజరైన ఎస్ సీ, ఎస్టీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. తాను బాధ్యత లు చేపట్టి నేటికి 18 నెలల 18 రోజులు అయిందన్నారు. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిస్ఫూర్తి తోనే తాను విశ్వ విద్యాలయంలో అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతిభ,సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పిస్తూ నియామకాలు చేపడుతున్నట్లు వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే విధం గా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం వంటి వినూత్న కార్యక్రమాలతో రైతులతో నిత్యం మమేకం అవుతున్నామని వివరించారు.బోధన, బోధన,బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి తోనే ఇన్ని కార్యక్రమాలు చేపట్టగలిగామని అభిప్రాయపడ్డారు.అందరి కృషి వల్లనే గతం లో 37 వ స్థానం లో ఉన్న విశ్వవిద్యాలయం గత ఏడాది 24 వ ర్యాంక్ సాధించిందన్నారు. ఈ ఏడాది 20 లోపు ర్యాంక్ సాధిస్తుందని, 2027 లో పది లోపు ర్యాంక్ ని విశ్వవిద్యాలయం సాధిస్తుందని అల్దాస్ జానయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త గా నియమితులైన వారు ఈ అవకాశాలని, అధికారాల్ని నీతి, నిజాయితీ, నిబద్ధత లతో బాధ్యత లని నిర్వర్తించి తెలంగాణా ప్రజల అస్తి అయిన ఈ విశ్వ విద్యాలయం ఖ్యాతి ని మరింత పెంచాలని అల్దాస్ జానయ్య పిలుపు ఇచ్చారు.ఈ సందర్బంగా రాజ్యాంగ అసలు ప్రతిని అల్దాస్ జానయ్య విడుదల చేశారు. ఎస్ సీ, ఎస్టీ ఉద్యోగులు ఉప కులపతి ని సన్మానించారు. అభినవ అంబేద్కర్ గా అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సిహెచ్. విద్యాసాగర్, రాజేంద్రనగర్ కళాశాల అసోసియేట్ డీన్ సి.నరేంద్ర రెడ్డి,విశ్వ విద్యాలయ అధికారులు, ఎస్ సీ, ఎస్టీ సెల్ ఆఫీసర్ ఇన్ చార్జి ఎం.రాజేశ్వర నాయక్, ఎస్ సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. ప్రవీణ్ కుమార్, ఎస్ ఎస్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. బాలాజీ నాయక్,బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ 2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు....

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్రంలో నీట్ 2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి అదనపు డిజిపి మహేష్ భగవత్,పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,సిపి లు,ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు,వరి ధాన్యం కొనుగోలు,జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అనుగుణంగా పని చేయాలని తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని,వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు.ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని,అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు,అభ్యర్థుల రిజిస్ట్రేషన్,బయోమెట్రిక్ వెరిఫికేషన్,అభ్యర్థుల తనిఖీ,బందోబస్తు ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు.రాష్ట్ర చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1చొప్పున 553బస్సులను మంజూరు చేసామని,ఈ బస్సులను జూన్ 9న సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు,సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు,ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు.జూన్12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.అదేవిదంగా అదనపు డిజిపి మాట్లాడుతు పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు జిల్లాలో 1వేయి 204మంది అభ్యర్థులు నీట్ 2026 పరీక్షకు హాజరు కానున్నారని,పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 5కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకొని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని,రవాణా సంబంధిత ఏర్పాట్లు చేసామని,తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా విద్యాశాఖాధికారి లలిత,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు,పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న జరగనున్న నీట్2026 పరీక్షకు 24పట్టణాలలో 208పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,72వేల 956మంది విద్యార్థులు హాజరు కానున్నారని,ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని,రాష్ట్ర,జిల్లా సమన్వయ కమిటీలు అందుకు వ్యాప్తంగా ఇప్పటి వరకు 71లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4వేల 488వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు10లక్షల 58వేల మంది రైతుల ఖాతాలలో 13వేల 577కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేసామని,మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా

## విజయదుర్గ పీఠాధిపతి మృతి పట్ల వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



తాడేపల్లి: విజయదుర్గ పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం మృతిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "పీఠాధిపతి మృతి ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటు. ఆధ్యాత్మిక రంగానికి విశిష్ట సేవలందిస్తూ వేలాది మంది భక్తులకు మార్గదర్శకులుగా నిలిచారు. ధర్మ పరిరక్షణ, సనాతన ఆధ్యాత్మిక విలువల ప్రచారం.. భక్తి మార్గ బోధన కోసం ఆయన జీవితాంతం అంకితభావంతో కృషి చేశారు" అని వైఎస్ జగన్ అన్నారు. "సుబ్రహ్మణ్యం గారి సేవలు, బోధనలు భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆయన మరణం భక్తజనులకు తీవ్ర వేదన కలిగించింది. సుబ్రహ్మణ్యం గారి కుటుంబ సభ్యులకు, శిష్యులకు, భక్తులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నా. సుబ్రహ్మణ్యం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# ఎపి కి చల్లటి కబురు ..!



అమరావతి : గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ అత్యంత చల్లటి కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. రాష్ట్రంలోని అనంతపురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాలను రుతుపవనాలు తాకినట్లు భారత వాతావరణ శాఖ అధికారికంగా వెల్లడించింది. రాబోయే రోజుల్లో రుతుపవనాలు వేగంగా ముందుకు కదలనున్నాయి. ఈ నెల 10వ తేదీ నాటికి ఎపిలోని సగానికి పైగా భూభాగానికి రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తొలకరి జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికే కేరళలోకి ప్రవేశించాల్సిన నైరుతి రుతుపవనాలు, ఈసారి మూడు రోజులు ఆలస్యంగా గురువారం కేరళను తాకాయి. అయినప్పటికీ, ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబరు వరకు సాగే రుతుపవనాల సీజన్‌లో దేశంలో 90 శాతం మేర సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి స్పష్టం చేసింది. రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ.. ఉక్కపోత, ఎండల తీవ్రత వెంటనే తగ్గే పరిస్థితి లేదని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా దక్షిణ కోస్తా ప్రాంతంలో వేడిగాలుల ప్రభావం మరికొద్ది రోజుల పాటు కొనసాగుతుందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తొలకరి జల్లులు కురిసి, రుతుపవనాలు పూర్తిగా విస్తరిస్తేనే ఉష్ణోగ్రతలు అదుపులోకి వస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## కాపీ కొట్టిన పథకానికి పాస్ మార్కులు రాలేదు: మాజీ మంత్రి



కాకినాడ: కూటమి ప్రభుత్వం చేతిలో మోసపోయామంటూ నిరుద్యోగులు, రైతులు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆశ్రయిస్తున్నారని మాజీ మంత్రి కన్నబాబు అన్నారు. శనివారం కాకినాడలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలు తీర్చడంతో ప్రభుత్వం విఫలమవడం వల్లే.. అమరావతి రైతులు మొదలుకుని డీఎస్సీ అభ్యర్థుల వరకు ప్రతి ఒక్కరూ వైఎస్ జగన్ ముందే గోడు వెళ్లబోసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తే తండోపతండాలుగా జగన్ వద్దకు ఎందుకు వస్తారో కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుతం బీజేపీ, జనసేన కూటమిలో భాగస్వామ్యులైతే కాంగ్రెసేమో వారికి రహస్య మిత్రులని ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే ఏకైక మట్నగాడు వైఎస్ జగన్ అన్నారు. వామపక్షాలు స్పందిస్తున్నా.. ప్రభుత్వాన్ని ఉధృతంగా నిలదీసే శక్తి కేవలం వైయస్ జగన్‌కే ఉంది. మూడు ప్రాంతాల్లో మూడు సభలు పెడతామంటున్న కూటమి నేతలు, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని గుండెల మీద చేయి వేసుకుని, దేవుడిపై ప్రమాణం చేసి చెప్పగలరా? ఆడబిడ్డ నిధి కింద 18 నుండి 50 ఏళ్ల మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామన్న హామీ ఏమైంది? నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతిని ఇవాల్టికి ఒక్క నిరుద్యోగికైనా ఇచ్చామని చెప్పగలరా? అని అడిగారు. జగన్ ఇచ్చిన 'అమ్మఒడి'ని కాపీ కొట్టి 'తల్లికి వందనం' అని పేరు మార్చారని అయినప్పటికీ పథకం అమలులో కనీసం పాస్ మార్కులు తెచ్చుకోలేదన్నారు. ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ 'తల్లికి వందనం' ఇస్తామన్న మాటను తుంగలో తొక్కారు. తల్లికి వందనం పథకంలో ఏకంగా 20 లక్షల మంది విద్యార్థులకు కూటమి ప్రభుత్వం మొండిచేయి చూపింది. రూ.13,112 కోట్ల బడ్జెట్ అవసరమైతే.. కూటమి ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ.8,456 కోట్లే అన్నారు. ఆక్వా రైతులను ఆదుకోకుండా.. నిన్న ఎక్స్‌పోలో 'బ్లూ ఎకానమీ' అంటూ బాబు గొప్పలు చెప్తున్నారు. జగన్ హయాంలో ఆక్వా రైతులకు కరెంట్ సబ్సిడీ ఇచ్చి, రొయ్యల మేత ధరలు పెరగకుండా నిలబెట్టాం. కూటమి రాగానే రొయ్యల మేత ధరలు ఎందుకు పెరిగాయి?.. సీజన్ వచ్చేసరికి రొయ్యల ధరలు ఎందుకు పడిపోతున్నాయని మాజీ మంత్రి కన్నబాబు కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు.

## హైడ్రాపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: నగరంలోని విపత్తు నిర్వహణ, ప్రజా ఆస్తుల రక్షణ, పట్టణ నియంత్రణ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడానికి ఏర్పాటైన సంస్థే హైడ్రా . అయితే ఇది గత కొంతకాలంగా బాగా ఫేమస్ అయ్యింది. అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటనలకు సంబంధించి హైడ్రా పేరు మార్మోగుతూనే ఉంది. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సంస్థను ఏర్పాటు చేశారు. 2024, జూలైలో దీన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీపుకొచ్చారు. అయితే తాజాగా హైడ్రాపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అని పేరు పెట్టడానికి గల కారణాలను వెల్లడించారు. నియంతగా పేరుగాంచిన హిట్లరే ఇందుకు కారణమన్నారు సీఎం రేవంత్. హైడ్రా అనే పేరు హిట్లర్‌కు చాలా ఇష్టమని, హిట్లర్‌కు చాలా దగ్గరగా ఉన్న హంతక ముఠా పేరు హైడ్రా అని సీఎం రేవంత్ తెలిపారు. అందుచేత అక్రమ కట్టడాలు చేసే వారు భయపడాలనే ఉద్దేశంతోనే హైడ్రా అని పేరుపెట్టామన్నారు. హైదరాబాద్‌లో చెరువులను ఎవరు ఆక్రమించాలనుకున్నా భయపడాలని ఉద్దేశంతోనే ఈ పేరు పెట్టామన్నారు.

# మయన్మార్‌తో చెలిమి



అనుచిత కారణాలవల్ల తరచు వార్తల్లో ఉండే మయన్మార్ నుంచి ఆ దేశాధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లాయింగ్ అయిదు రోజుల పర్యటన కోసం శనివారం మన దేశం వచ్చారు. ఆయనతోపాటు వచ్చిన బృందంలో కేబినెట్ మంత్రులు, వ్యాపారవేత్తలు ఉన్నారు. కొన్ని దశాబ్దాలక్రితం ఇలాంటి పర్యటన ఊహించలేం. ఎందుకంటే ఆ దేశం నిరంతరం సైన్యం పడగనీడలో మనుగడ సాగిస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను సైన్యం బతకనీయదు. 2020లో తిరుగులేని మెజారిటీతో వరసగా రెండోసారి ఎన్నికైన ప్రజా స్వామ్య ఉద్యమ నేత ఆంగ్ సాన్ సూకీ నాయకత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమాక్రసీ (ఎన్ఎల్‌డీ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, ఏడాదిలోపే సైనిక దళాలు హస్తగతం చేసుకున్నాయి. మన పొరుగును మనం ఎంచుకోలేం. అక్కడ ఎలాంటి ప్రభుత్వాలుండాలో ఆశించటం కూడా అసాధ్యం. మారుతున్న ప్రపంచ పరిణామాల నేపథ్యంలో మన ప్రయోజనాలు తప్ప వేరే దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని, అందుకోసం అక్కడి పాలకులపై 'నైతిక ఒత్తిడి' తీసుకురావాలనుకోవటం వృథా ప్రయాసగా, అనవసర చాదస్తంగా భావించే ధోరణి అలుముకుంది. మార్క్సిజాన్ని అనుసరిస్తున్నానని చెప్పుకొనే చైనా దశాబ్దాల క్రితమే ఈ సూత్రాన్ని నమ్మి మయన్మార్‌ను అక్కున చేర్చుకుని అన్నివిధాలా లాభపడింది. వాస్తవానికి మయన్మార్‌తో మన దేశానికి సన్నిహిత సంబంధాలుండేవి. 1951లో ఆ దేశంతో స్నేహ ఒప్పందం కుదిరింది. 1955లో మనతోపాటు అలీనోద్యమ అంకు రార్పణకు తోడ్పడిన దేశాల్లో మయన్మార్ ఒకటి. కానీ 1958లో సైనిక పాలకుల ఆగమనం తర్వాత ఆ సంబంధాలు దెబ్బతిన్నాయి. మనమే కాదు... దాదాపు ప్రపంచ దేశాలన్నీ దానితో 'దౌత్యపరమైన అంటరానితనాన్ని' పాటించటం మొదలెట్టాయి. 1988లో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని సైనిక పాలకులు అణిచేయటాన్ని నిరసిస్తూ సూకీకి భారత్ మద్దతు ప్రకటించింది. 1992లో జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ అవగాహన అవార్డుకు ఆమెను ఎంపిక చేసింది. కానీ వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2002లో మళ్లీ దాంతో సంబంధ బాంధవ్యాలు పునరుద్ధరించి మాండలేలోని భారత కాన్సులేట్‌ను పునఃప్రారంభించింది. తిరిగి మళ్లీ 2014లో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని ఎన్డీయే అధికారంలోకొచ్చేవరకూ ఇరు దేశాల సంబంధాలూ అంతంత మాత్రమే. 2017లో మోదీ మయన్మార్‌ను సందర్శించారు. మన దేశానికి మయన్మార్‌తో 1,643 కిలోమీటర్ల పొడవునా అంతర్జాతీయ సరిహద్దు ఉంది. ఇందులో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ (520 కి.మీ.), నాగాలాండ్ (215 కి.మీ.), మిజోరం (510 కి.మీ.), మణిపూర్ (398 కి.మీ.)ఉన్నాయి. 2021లో తిరిగి సైనిక పాలకులు అధికారం చేజిక్కించుకున్నాక మన దేశం గతంలో మాదిరి మయ న్మార్‌ను ఏకాకిని చేయాలనుకోలేదు. నిరంతరం సంబంధ బాంధవ్యాల్లో ఉంటే అక్కడ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అది దోహదపడుతుందనీ, దాంతోపాటు సరిహద్దు భద్రత విషయంలో మన ప్రయోజనాలు నెరవేరుతాయనీ భావించింది. దానికితోడు మయ న్మార్‌ను దూరం చేసుకుంటే అది చైనాకు దగ్గరకావటం మినహా సాధించేదేమీ ఉండదని కూడా అనుకుంది. అందుకే కావొచ్చు... సైనిక చీఫ్ పదవి వదులుకుని, దేశాధ్యక్షుడైన రెండు నెలల్లోనే తన తొలి విదేశీ పర్యటనకు మిన్ మన దేశాన్ని ఎంచుకున్నారు. నిరుడు డిసెంబర్, ఈ ఏడాది జనవరి మధ్య జరిపిన ఎన్నికల్లో మిన్ భారీ ఓట్లతో విజయం సాధించారు. దాదాపు అన్ని విపక్షాలనూ ఎన్నికల్లో పాల్గొననీయకపోవటంవల్ల ఇది సాధ్యమైంది. ఆ సంగతలావుంచి మయన్మార్‌తో కుదిరిన ఒప్పందాలు మన దేశానికి వ్యూహాత్మకంగా, భద్రతాపరంగా మేలుచేసేవే. అంతర్జాతీయ కరెన్సీ బదులు మన రూపాయి, మయన్మార్ క్యాట్‌లలో లావాదేవీలు జరుపుకోవాలనీ... ఇంధనం, మైనింగ్, ఆగ్రో ప్రోసెసింగ్ రంగాల్లో సహకరించుకోవాలనీ నిర్ణయించుకున్నాయి. అలాగే నౌకా శ్రయ నిర్మాణంలో మయన్మార్‌కు తోడ్పడేందుకు అవగాహన కుదిరింది. ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి రేపే సంస్థలకు ఆశ్రయం లభించకుండా చర్యలు తీసుకుంటామని మయన్మార్ హామీ ఇచ్చింది. వర్తమానంలో ఇరుగు పొరుగుమధ్య సర్దుబాట్లు తప్ప 'అనవసర' చాదస్తాలు ఉండబోవని ఈ పర్యటన నిరూపించింది.

# యుద్ధం ఉన్నట్టా... లేనట్టా?!



అయోమయాన్ని సృష్టించటానికీ, అవతలి పక్షంపై పైచేయి సాధించటానికీ ఎంతకైనా తెగించే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈసారి అమెరికన్ కాంగ్రెస్‌కు పెద్ద అబద్ధం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇరాన్‌తో శత్రుత్వాన్ని ఆపి, అక్కడున్న సేనలనువెంటనే వెనక్కి పిలిపించాలని 215--208 ఓట్ల తేడాతో బుధవారం అమెరికన్ కాంగ్రెస్ తీర్మానించగా, 'అసలు యుద్ధం ఎక్కడుంది? అది ఏప్రిల్ మొదటి వారంలోనే ముగిసి పోయింది. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అది కొనసాగుతోంది'అంటూ ట్రంప్ లేఖ రాశారు. ఇజ్రాయెల్‌తో కుమ్మక్కై, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై మొదలు పెట్టిన దండయాత్ర ఇప్పటికీ ఆగలేదు. హోర్ముజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. తమ షరతులకు తలొగ్గితేనే ఒప్పందం సాధ్యమంటూ ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ తీర్మానానికి కొన్ని గంటలముందు కూడా అమెరికా దాడులకు ప్రతీకారంగా కువైట్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు చేసింది. కానీ ఈ ఘర్షణల్ని యుద్ధంగా పరిగణించరాదని ట్రంప్ భాష్యం చెబుతున్నారు. నిజానికి యుద్ధం ఆపాలని ప్రతినిధుల సభ ఆదేశించినంత మాత్రాన ట్రంప్‌కొచ్చే నష్టమేం లేదు. ఆ తీర్మానం చట్టపరంగా కీలకమైన చర్యే కావొచ్చు, కానీ ఆచరణలో అదే మంత పనికొచ్చేది కాదు. నలుగురు రిపబ్లికన్ సభ్యులు డెమాక్రాట్లతో చేయి కలపటంతో తీర్మానం ఆమోదం పొందింది. 1973లో వచ్చిన యుద్ధ అధికారాల చట్టంకిందకాంగ్రెస్ అనుమతి లేకుండా అధ్యక్షుడు యుద్ధంలోకి దిగితే, రెండు నెలల్లో దాన్నిముగించాల్సి ఉంటుంది. ఒకవేళ యుద్ధం ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఉందని భావిస్తే మరో 30 రోజులు పొడిగించటానికి అధ్యక్షుడికి వెసులుబాటుంది. కానీ అటు తర్వాత మాత్రం అసాధ్యం. ట్రంప్ రాసిన లేఖ ప్రకారం నిండా నెలకుమించి యుద్ధం సాగలేదు! కాల్పుల విరమణ అమల్లో ఉందంటే యుద్ధం లేనట్టేననీ, 'అవసరమైన'సందర్భాల్లో చేస్తున్న దాడుల్ని యుద్ధంగా పరిగణించరాదనీ యుద్ధ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ వాదిస్తున్నారు. తలా తోకా లేకుండా మాట్లాడటంలో ట్రంప్ సిద్ధహస్తుడు. ఒకపక్క కాంగ్రెస్ చేసిన తీర్మానం దేశభక్తి రాహిత్యమంటూనే, అదే నోటితో అదెప్పుడో ముగిసిందని చెబు తున్నారు. ఆయన తర్కం ప్రకారం యుద్ధం చేయటమే దేశభక్తి అయితే, దాన్ని నిలి పేసిన తనకూ దేశభక్తి లోపించినట్టే. ఈ వాదప్రతివాదాల మాటెలావున్నా ఇలాంటి అధ్యక్షుణ్ణి నెత్తిన పెట్టుకున్నందుకు ముమ్మందు ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదు. ఈ నెలాఖరుతో యుద్ధం వంద రోజులకు చేరుతుంది. యుద్ధం ఆగేందుకు ఇప్పటికి నాలుగుసార్లు ప్రతినిధుల సభలో డెమాక్రాట్లు తీర్మానాలు పెట్టారు. కానీ మొదటి మూడుసార్లూ అవి వీగిపోయాయి. మూడోసారి తీర్మానమైతే 212--212తో ఎటూతేలకుండా ముగిసింది. ఈసారి అది నెగ్గినా ట్రంప్ తన తర్కంతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. యుద్ధంవల్ల ఇరాన్‌లో ఇంతవరకూ 3,400 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, 13 మంది అమెరికన్ సైనికులు మరణించారు. 2,900 కోట్ల డాలర్లు ఖర్చయిందని పెంటగాన్ చెబుతుండగా, ఇదంతా ముగిసేసరికి లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ మూర్ఖత్వం ఇలాగే కొనసాగితే అమెరికా నిండా మునగటం ఖాయం. దాంతో పాటు డాలర్‌తో ముడిపడివున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ దివాలా స్థితికి చేరుకుంటాయి. ఇంధనం, ఎరువుల ధరలు ఆకాశాన్నంటి ఇప్పటికే ట్రంప్ రేటింగ్ నేల చూపులు చూస్తోంది. ప్రతినిధుల సభ చేసిన తీర్మానంవంటిదే రిపబ్లికన్ల ఆధిక్యతగల సెనేట్‌లో కూడా చేస్తే అమెరికా అధ్యక్షుడి సంతకం అవసరం లేకుండానే యుద్ధం ఆపాల్సి ఉంటుంది. అయితే అలాంటి సందర్భం ఎదురైనప్పుడు సైతం దాన్ని ట్రంప్ వీటో చేయొచ్చని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. మొత్తానికి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ తీర్మా నిస్తే తప్ప ఇవన్నీ పెద్దగా పనికొచ్చేవి కాదు. ఇప్పటికే మొత్తం ఓటర్లలో 64 శాతంమంది ట్రంప్ యుద్ధోన్మాదాన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్నట్టు సర్వేలు చెబుతున్నాయి. తటస్థ ఓటర్లలో అయితే 73 శాతంమంది యుద్ధం ఆపాలని కోరుకుంటున్నారు. ఎవరెంతగా కోరుకున్నా ట్రంప్ మాత్రం స్వీయ వినాశనంవైపే అమెరికాను తీసుకుపోతున్నారు.

# ఒక పరీక్ష... లక్షల జీవితాలు!

### "అమ్మా... నాన్నా... మళ్లీ నీట్ పరీక్ష రాసే ధైర్యం నాకు లేదు."

నాగ్‌పూర్‌లో ఆత్మహత్యకు ముందు 18 ఏళ్ల ఆకాంక్ష చతుర్వేది రాసిన ఈ వాక్యం నేటి భారత విద్యావ్యవస్థ వైఫల్యానికి అద్దం పడుతోంది. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్‌కు చెందిన ఆ యువతి డాక్టర్ కావాలనే కలతో నెలల తరబడి కష్టపడి మే 3వ తేదీన నీట్-2026 పరీక్ష రాసింది. పరీక్ష బాగా రాశానని, మంచి ర్యాంకు వస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పింది. కానీ ప్రశ్నాపత్రం లీకైన నేపథ్యంలో పరీక్ష రద్దు చేస్తున్నట్లు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఎ) మే 12న ప్రకటించగానే ఆమె ఆశల ప్రపంచం కుప్పకూలిపోయింది. జూన్ 3న వెలుగులోకి వచ్చిన ఆమె సూసైడ్ నోట్ దేశాన్ని కలచివేస్తోంది. వంటమనిషిగా పనిచేస్తున్న ఆమె తండ్రి కృష్ణకుమార్ చతుర్వేది మూడు సార్లు గుండెపోటుకు గురైనా, అప్పులు చేసి కూతురిని కోచింగ్‌కు పంపించాడు. కుటుంబం పెట్టుకున్న ఆశలు, తనపై ఉన్న బాధ్యత, మళ్లీ మొదటి నుంచి పోరాటం చేయాల్సిన పరిస్థితి ఆమెను తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేశాయి. చివరకు ప్రాణాలు తీసుకునేలా చేశాయి. నీట్ పరీక్ష ఒత్తిడి, పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో వైఫల్యాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల జాబితా ఆందోళన కలిగిస్తోంది. నీట్ పరీక్ష రద్దు తరువాత రాజస్థాన్‌కు చెందిన 22 ఏళ్ల ప్రదీప్ మేఘ్వాల్, బిహార్‌కు చెందిన శృతి కుమారి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రితిక్ మిశ్రా, ఢిల్లీలోని అన్షికా పాండే వంటి విద్యార్థుల బలవన్మరణాలు కూడా ఇదే ఆవేదనను ప్రతిబింబిస్తున్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం... గత ఐదేళ్లలో నీట్ ఒత్తిడిని తట్టుకోలేక 93 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 2025లో అత్యధిక మరణాలు నమోదవగా, 2026లో ఇప్పటివరకు 14 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇవి వ్యక్తిగత విషాదాలు కావు; మన విద్యా వ్యవస్థ సృష్టిస్తున్న సామాజిక సంక్షోభానికి సంకేతాలు. ఏటా 22.8 లక్షల మంది విద్యార్థులు వైద్య విద్య కోసం పోటీ పడుతుంటే, అందుబాటులో ఉన్న సీట్లు 59,416 మాత్రమే! అంటే ప్రతి 38 మందిలో ఒకరికే అవకాశం దక్కుతోంది. 2016లో నీట్‌ను ప్రవేశపెట్టినప్పుడు పారదర్శకత, సమాన అవకాశాలు, అవినీతి నిరోధం లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కానీ వాస్తవం భిన్నంగా ఉంది. ప్రశ్నాపత్రాల లీకులు, అవకతవకలు, ఫలితాల వివాదాలు వరుసగా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. 2024లో ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ ఏడాది అత్యాధునిక భద్రతా ఏర్పాట్లు, ఏఐ నిఘా, 5జీ జామర్లు ఉన్నప్పటికీ ప్రశ్నాపత్రం అక్రమార్కుల చేతికి చేరింది. పరీక్ష రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మోడీ ప్రభుత్వ




పాలనాకాలంలో ఇప్పటివరకూ 79 పరీక్షల పత్రాలు లీకైనట్టు వస్తున్న వార్తలు ఆందోళనకరం. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడిన పరీక్షలను కూడా విశ్వసనీయంగా నిర్వహించలేకపోవడం కేంద్ర విద్యా యంత్రాంగ వైఫల్యానికి నిదర్శనం. ఈ ఏడాది సీబీఎస్ఈ పరీక్షల మూల్యాంకనంపై కూడా ఈ ఏడాది తీవ్ర విమర్శలు వచ్చాయి. లక్షలాది మంది విద్యార్థులు రీ-వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవడం, మూల్యాంకన వ్యత్యాసాలపై ఆరోపణలు రావడం, డేటా భద్రతపై సందేహాలు తలెత్తడం ఆందోళనకరం. దేశంలో అత్యంత కీలకమైన పరీక్షా వ్యవస్థలు నీట్, సీబీఎస్ఈ రెండింటిలోనూ ఇంతటి వివాదాలు చోటుచేసుకోవడం మోడీ ప్రభుత్వ వైఫల్యానికి సంకేతం. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. అయినా కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోవడం బాధ్యతారాహిత్యం.వైద్య విద్య ప్రవేశపరీక్షను రాష్ట్రాల నుంచి తప్పించి జాతీయ పరీక్షగా నిర్వహించడంపైనా విమర్శలు ఉన్నాయి. రాష్ట్రాల విద్యా వాస్తవాలు, ప్రాంతీయ అసమానతలు,

స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఒకే పరీక్షతో అందరినీ కొలవడం సరైంది కాదు. ప్రస్తుతం ఉన్న కేంద్రీకృత విధానం విద్యార్థులను కోచింగ్ పరిశ్రమపై ఆధారపడేలా చేస్తోంది. విద్య జ్ఞాన సాధన ప్రక్రియ కాకుండా ర్యాంకుల వేటగా మారిపోయింది! ధనిక కుటుంబాల పిల్లలకు ఖరీదైన కోచింగ్ అందుబాటులో ఉండగా, సామాన్య కుటుంబాల ప్రతిభావంతుల పిల్లలు ప్రారంభం నుంచే అసమాన పోటీలోకి నెట్టబడుతున్నారు. ఈ విధానం మారాలి. పాఠశాల విద్యలో సాధించిన ప్రతిభ, ప్రవేశ పరీక్ష ఫలితాలు, ఇతర అర్హతలను సమన్వయం చేసే విధానాలను పరిశీలించాలి. వైద్య విద్యా సీట్ల సంఖ్యను పెంచాలి. విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రత్యేక సహాయక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. విద్యను వ్యాపారంగా మార్చిన కోచింగ్ సంస్కృతిని నియంత్రించాలి. పరీక్షను ఎదుర్కొనే ధైర్యాన్ని చంపేయడం కాదు; సవాళ్లను ఎదుర్కొనే సత్తాను ఇవ్వడం విద్యావ్యవస్థ లక్ష్యంగానూ, లక్షణంగానూ ఉండాలి. ఒత్తిడితో నలగని విద్యార్థులను దేశానికి అందివ్వాలి.

## చిన్నచిలకమర్రి గ్రామ సెక్రెటరీ జగదీష్ ను సన్మానించిన సర్పంచ్ గడ్డం యాదగిరి




( లోకల్ గైడ్ షాద్ నగర్)మీరు ఎక్కడ ఉద్యోగం చేసిన మంచి పేరు ప్రాఖ్యతలు సంపాదించాలని,చిన్న చిల్కమర్రి గ్రామభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని చిన్న చిల్కమర్రి సర్పంచ్ గడ్డం యాదగిరి అన్నారు.గ్రామ పరిపాలనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా చిన్న చిల్కమర్రి గ్రామ కార్యదర్శి జగదీశ్ ను మరో ప్రాంతానికి బదిలీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో గ్రామ కార్యదర్శి విశేష కృషి చేశారని వివరించారు.కొత్తగా విధులు నిర్వహించే ప్రాంతంలో కూడా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరిగా జరుగుతుందని వివరించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ నన్ను గ్రామస్థులు ఎంతగానో ఆదరించారని, నేను ఎక్కడికి వెళ్లినా ఈ గ్రామాన్ని మర్చిపోలేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలిగి కృష్ణ, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు కావాలి సత్యమ్మ, మంగమ్మ, మల్లేష్,సాయినాథ్ గౌడ్, లావణ్య,వాణి శ్రీ,పల్లె నర్సింహ రెడ్డి,గ్రామస్థులు కొత్త శేఖర్, తెలుగు యాదయ్య,అంగన్వాడీ టీచర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## జనగణన--2027 సర్వేకు సంబంధించి సూపర్ వైజర్లు, ఏనుమరేటర్లు సర్వే ప్రక్రియ ను పూర్తి చేయాలి



వికారాబాద్

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

లోకల్ గైడ్, వికారాబాద్ :జిల్లా లో జనగణన--2027 సర్వే ఈ నెల తొమ్మిదవ తేదీ చివరి తేదీ ఉన్నందున ప్రజలు అందరు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని,మిగిలి పోయిన కుటుంబ వివరాలు తప్పని సరిగా నమోదు చేయించు కోవాలని,ఎక్కడైనా, ఎవరైనా గణన గృహము నమోదు జరుగ పొతే సంబంధిత తహసీల్దార్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రజలు ఎనిమరేటర్లకు తమ వివరాలు ఇచ్చి పూర్తిస్థాయిలో నమోదు చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ఏసీపీ లక్ష్మీనారాయణ



తంగళ్లపల్లి లో గ్రామ సభ

( లోకల్ గైడ్ కొందుర్గ్) కొందుర్గ మండల పరిధిలోని తంగళ్ళపల్లిలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్పంచ్ జి చందన గోవర్ధన్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్న గ్రామసభ కార్యక్రమానికి స్పెషలనన్ ఆఫీసర్ ఎమ్మార్వో ,సెక్రెటరీ పర్వీన్ , స్పెషల్ గెస్ట్ ఏసీపి లక్ష్మీనారాయణ సీఐ శ్రీనివాస్ ,కొందుర్గ్ ఎస్ఐ రవీందర్ నాయక్ ,వార్డ్ నెంబర్లు, మహిళ గ్రూప్ సభ్యులు, రైతులు, యువకులు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు హాజరయ్యారు. సభను ఉద్దేశించి ఏసీపి లక్ష్మీనారాయణ ముఖ్యంగా యువత సరైన మార్గంలో నడవాలని చెడు వ్యసనాలైనా డ్రగ్స్, మత్తు పదార్థాలు, ఫోన్లో వచ్చే సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని. ప్రయాణ సమయంలో కచ్చితంగా హెల్మెట్ ధరించాలనీ ఏదైనా అపరిచిత వ్యక్తులతో ప్రాబ్లమ్స్ వస్తే వెంబడే పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు.

## మాతృత్వానికి మంగళహారతి.

## - చీర, పండ్లు గాజులతో గర్భిణులకు శుభాశీస్సులు.



- మంబాపూర్‌లో 35 మంది గర్భిణీ మహిళలకు ఘనంగా శ్రీమంతం.

- కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.

లోకల్ గైడ్ తాండూర్: మాతృత్వం అనేది సృష్టిలోనే అత్యంత పవిత్రమైన వరం. అలాంటి మాతృత్వానికి గౌరవం చాటుతూ పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 35 మంది గర్భిణీ మహిళలకు శనివారం ఘనంగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు సంప్రదాయబద్ధంగా చీర, పండ్లు, గాజులు, పసుపు, కుంకుమ తదితర శుభప్రదమైన వస్తువులను ఒడిలో పెట్టి ఆశీర్వదించారు. వారి ఆరోగ్యం, సుఖప్రసవం, పుట్టబోయే బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంప్రదాయ వాతావరణంలో ఎంతో ఆనందోత్సాహాల మధ్య సాగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్ పర్సన్ విజయలక్ష్మి యాదవ్ మాట్లాడుతూ... గర్భిణీ మహిళల ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులతో పాటు సమాజం కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మహిళల సంక్షేమం, మాతా శిశు ఆరోగ్యం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సమాజంలో మాతృత్వానికి గౌరవం పెంపొందించే దిశగా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. గర్భిణీ మహిళలకు మానసిక ధైర్యం, సామాజిక ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తల్లిగా మారబోతున్న ప్రతి మహిళ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా డెలివరీ తర్వాత బాలింతలకు “జనని కిట్టు” సైతం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భార్గవి, అక్బర్ బాబా, వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అనిల్, రాము నాయక్, నవీన్ కుమార్, నందకుమార్, సురేష్, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే షీ టీం... మంచిర్యాల డిసిసి ఎ భాస్కర్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మహిళల భద్రత,రక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా షీ టీంను ఏర్పాటు చేసిందని మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ తెలిపారు.లక్షెట్టిపేట పట్టణంలోని ఎల్‌కే గార్డెన్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,సేవలు,స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి వారం వివిధ శాఖల అధికారులను క్షేత్రస్థాయికి పంపుతున్నట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితులు,భద్రతాపరమైన సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే100నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.కాల్ వచ్చిన 5నిమిషాల్లోపు పోలీసులు స్పందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రస్తుతం కొంతమంది యువతులు ప్రేమ పేరుతో ఇతర కారణాలతో మోసపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని,తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.మహిళలపై వేధింపులు,అసభ్య ప్రవర్తన వంటి ఘటనలు ఎదురైనప్పుడు షీ టీంను సంప్రదించాలని కోరారు.మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు.ఇటీవల గంజాయి నిల్వ,విక్రయం,వినియోగానికి సంబంధించిన కేసుల్లో సుమారు 70మందిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు,వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని,వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొంత అంజలి,మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్,తహసిల్దార్ దిలీప్ కుమార్,లక్షెట్టిపేట ఎస్ఐ గోపతి సురేష్,షీ టీం ఎస్ఐ హైమ, ఏఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించాలి

ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి

డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలిమధిర మండలం జాలిముడి గ్రామంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







ఖమ్మం, జూన్ - 06:లోకల్ గైడ్ :ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని సరైన ఓటరు జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని జాలిముడి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్‌ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు.ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రాంబాబు, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంలో గేదెల దొంగల ముఠా అరెస్ట్




లోకల్ గైడ్' ఖమ్మంగంపలగూడెం, బోనకల్లు, చింతకాని మండలాల్లో వరుస గేదెల చోరీలకు పాల్పడుతున్న ముఠా పట్టివేత.రెండు అశోక్ లేలాండ్ వాహనాలు స్వాధీనం చేసుకొని నలుగురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులుపెనుగంచిప్రోలు ప్రాంతానికి చెందిన కంభం సాయి, పెనుగొండ సాయి, ఓర్సు గోపాలకృష్ణ, ముద్రకోల గోపీచంద్‌లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులపై గంపలగూడెం, బోనకల్లు, చింతకాని తదితర ప్రాంతాల్లో గేదెలు, మోటార్ల దొంగతనాలకు సంబంధించిన పలు కేసులు నమోదైనట్లు సీఐ మధు తెలిపారు.

## తురకకాశలకు అండగా హరీష్‌రావు.. రైతుల కోసం ఇరిగేషన్ పనులపై సమీక్ష.. అమర్‌నాథ్ సేవా సమితి సేవలకు ప్రశంసలు

మైనారిటీల సంక్షేమ నిధులపై కాంగ్రెస్‌ను నిలదీసిన హరీష్‌రావు

వానాకాలానికి ముందే పెండింగ్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి సేవలు ఆదర్శమని ప్రశంస



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 6: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శనివారం సిద్దిపేటలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ మైనారిటీల సంక్షేమం, రైతుల సమస్యలు, సామాజిక సేవా కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో సామాజిక సేవకులు, ఎమ్మెల్సీ ఆమీర్ అలీ ఖాన్ సహకారంతో తురకకాశా కులస్తులకు పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హరీష్‌రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో ఏమీ చేయడం లేదని విమర్శించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.4 వేల కోట్ల బడ్జెట్ ప్రకటించినప్పటికీ కనీసం రూ.1,100 కోట్లను కూడా ఖర్చు చేయలేదన్నారు. తురకకాశా కులస్తులకు రావాల్సిన రూ.5 కోట్ల నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తి నిధుల విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మండుటెండల్లో బండరాళ్లు పగులగొడుతూ జీవనం సాగిస్తున్న తురకకాశాల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. వారి పిల్లలు కూలీ పనుల్లో కాకుండా చదువులో రాణించేలా చూడాలని సూచించారు. ఎమ్మెల్సీ ఆమీర్ అలీ ఖాన్ అందించిన 50 యంత్రాలకు తోడు తనవంతుగా మరో 50 యంత్రాలు అందజేస్తానని ప్రకటించారు.అనంతరం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశమైన హరీష్‌రావు, రానున్న వానాకాలం సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చందలాపూర్, ఇర్కోడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గోపులాపూర్, కస్తూరిపల్లి చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే నియోజకవర్గంలోని పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువల లైనింగ్ పనులు, చెరువులు, కుంటల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.అదే రోజు సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి నూతన కార్యవర్గ సభ్యులు హరీష్‌రావును కలిసి అమర్‌నాథ్ యాత్ర బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా మంచు కొండల్లో వేలాది మంది భక్తులకు సిద్దిపేట అన్నప్రసాదం అందిస్తున్న అమర్‌నాథ్ సేవా సమితి సేవలు ఆసియా ఖండంలోనే ఆదర్శంగా నిలిచాయని ప్రశంసించారు. ధార్మిక, సామాజిక సేవా రంగాల్లో సమితి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం కూడా ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.




## ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించాలి ఎసిపి కిరణ్ కుమార్.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 29వ వార్డు పోస్ట్ ఆఫీస్ బస్తీలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏసీపీ వి కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు,యువత భవిష్యత్తు,ఆరోగ్యం,కుటుంబ వ్యవస్థపై అది చూపే ప్రతికూల ప్రభావాల గురించి వివరించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని సూచించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.ఆన్‌లైన్ మోసాలు,ఓటీపీ మోసాలు,ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీములు,సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎలాంటి అనుమానాస్పద కాల్స్,మెసేజ్‌లు,లింక్‌లకు స్పందించవద్దని,సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అదేవిధంగా సిఐ శ్రీనివాస రావు మాట్లాడుతు ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని,బస్తీలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు.అనుమానాస్పద వ్యక్తులు,కార్యకలాపాలు గమనిస్తే వెంటనే డయల్ 100,స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటు,చదువు,క్రీడలు,ఉపాధి వైపు దృష్టి సారించాలని,తల్లిదండ్రులు పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలని తెలిపారు.మైనర్ లు వాహనాలు నడపరాదని,హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.మహిళలు,చిన్నారులు ఎలాంటి వేధింపులు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించి,షీ టీమ్ సహాయం పొందాలని సూచించారు.గంజాయి,ఇతర మత్తు పదార్థాల విక్రయం,వినియోగం గురించి తెలిస్తే గోప్యంగా పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఎఎస్ఐ వేణు గోపాల్,హెడ్ కానిస్టేబుల్ స్వప్న,కానిస్టేబుల్ గణేష్,వార్డు కౌన్సిలర్ పున్నం చంద్రు,మున్సిపల్ అధికారి అఫ్రీద్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారిగా జోగేశ్వర్ జాదవ్ బాధ్యతల స్వీకారం

కలెక్టర్ హైమావతిని మర్యాదపూర్వకంగా కలిసిన డీటీఓ

రవాణా శాఖను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని సూచన




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 6:సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారిగా (డీటీఓ) జోగేశ్వర్ జాదవ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో సిద్దిపేట జిల్లా రవాణా శాఖను రాష్ట్రంలోనే ముందువరుసలో నిలిపేలా కృషి చేయాలని జోగేశ్వర్ జాదవ్‌కు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.కాగా, ఇంతకుముందు జిల్లా రవాణా అధికారిగా పనిచేసిన లక్షణ్ బదిలీపై మంచిర్యాల జిల్లాకు వెళ్లిన విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) శివస్వప్న తదితరులు పాల్గొన్నారు.

